


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 24 | సంచిక : 1 | ది. 22-2-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## హైడ్రా పై హైకోర్టు ఆగ్రహం.. అలాగైతే రద్దు చేస్తాం..



**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారంలో హైడ్రా అనుసరిస్తున్న తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జీవో 99కు విరుద్ధంగా వెళ్తే ఆ జీవోను రద్దు చేయాల్సి వస్తుందన్నారు. అంతే కాదు హైడ్రాను మూసి వేయాలని ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందని ఘాటుగా హెచ్చరించింది. హైడ్రాను అడ్డు పెట్టుకుని కొంతమంది వ్యక్తిగత కక్షలతో ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టింది.వాటి ఆధారంగా కూల్చివేతలు చేపట్టడం సరికాదని సూచన చేసింది. కేవలం పత్రాలను చూసి హక్కులను ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించింది. హక్కులను నిర్ణయించే అధికారం ఆ సంస్థకు ఎక్కడుందని నిలదీసింది. నోటీసులు జారీ చేసి వివరణ ఇచ్చేందుకు తగిన గడువు ఇవ్వాలని పేర్కొంది. చట్ట ప్రకారం కూల్చివేతలు చేపట్టాలని ఎన్నిసార్లు చెప్పినా తీరు మారదా అని కాసింత ఆగ్రహం వ్యక్తం చేసింది.

**అసలు కేసు ఏంటి?..** సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ముత్తంగి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడు. తన స్థలానికి సంబంధించిన వివరాలను పరిశీలించకుండా షెడ్‌ను కూల్చి వేశారని పేర్కొన్నాడు. ఆ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ విచారణకు హాజరయ్యారు. పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపించారు. పార్కు స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని గాయత్రి మెంబర్స్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు హైడ్రా కూల్చివేతలు చేపట్టిందని వివరించారు. నిర్మాణాలకు 2023 నవంబరు 15న పంచాయతీ అనుమతులు మంజూరు చేసిన విషయాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా తరఫు న్యాయవాది తన వాదనలు వినిపించారు. గతంలో పంచాయతీ కార్యదర్శిని బెదిరించి అనుమతులు తీసుకున్నారని ఆర్గ్యుమెంట్ చేశారు. తర్వాత వాటిని రద్దు చేస్తూ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. 2023లో అనుమతులు మంజూరు చేస్తే 2025లో ఎలా రద్దు చేస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. ఇన్నాళ్లు ఏం చేశారని నిలదీశారు. గత విచారణ సందర్భంగా ఈ ఉత్తర్వులను ఎందుకు సమర్పించలేదని సూటిగా ప్రశ్న వేసింది.అదే అసోసియేషన్ హైడ్రా రాక ముందు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించింది. పార్కు ఆక్రమణ జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నలు లేవనెత్తింది.

**పార్కు స్థలమని నిర్ణయించడానికి మీరెవరు?..** హక్కులను నిర్ణయించాల్సింది సివిల్ కోర్టు అన్న విషయం తెలియదా..? అని ప్రశ్నించింది. పిటిషనర్‌ను కబ్జాదారుగా ఎలా పేర్కొంటారని హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌ను నిలదీసింది. పిటిషనర్‌కు చెందిన స్థలంలో యథా స్థితి కొనసాగించాలని ఆదేశించింది. అన్ని వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైడ్రాను ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి ఐదుకు వాయిదా వేశారు.

## కేసీఆర్, జగన్ కొత్త స్ట్రాటజీ- ఆపరేషన్ షురూ..!!



**హైదరాబాద్/విజయవాడ, ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు. ఇద్దరూ దాదాపుగా ఒకే బాటలో పయనిస్తున్నారు. ఇద్దరూ ఒకే రక మైన వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇద్దరి లక్ష్యం ఒక్కటే. ఆ ఇద్దరే ఏపీ - తెలంగాణ మాజీ సీఎం లు జగన్ - కేసీఆర్ లు. ఎన్నికల్లో ఓటమి తరువాత కేసీఆర్ ఫాం హౌస్.. జగన్ బెంగళూరు కు పరిమితి అయ్యారు. ఇప్పుడు ఇద్దరూ తిరిగి యాక్టివ్ అయ్యారు. ఒకే స్ట్రాటజీ అమలు చేస్తున్నారు. టార్గెట్ ఫిక్స్ అయింది. ఈ ఇద్దరి కొత్త వ్యూహాలు ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిని పెంచుతున్నాయి.

**ఇద్దరూ ఒకే అజెండా..** ఇద్దరు మాజీ సీఎంలు కేసీఆర్ - జగన్ ఇద్దరూ దాదాపు ఒకే సమయంలో బయటకు వచ్చారు. 2023 ఎన్నికల్లో ఓటమి తరువాత కేసీఆర్ ఫాం హౌస్ లోనే ఉంటున్నారు. ఏడు నెలల తరువాత ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి వ్యాఖ్యలు చేసారు. తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసారు. తాను అంతా గంభీరంగా చూస్తున్నానంటూ పార్టీ నేతలకు చెప్పుకొచ్చారు. ఇక జనంలోకి వెళ్లేందుకు కేసీఆర్ ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ ద్వారా తన కార్యాచరణ ప్రకటించనున్నారు.

**అసెంబ్లీకి దూరంగా..** ఏపీలో జగన్ ఇదే సమయంలో బయటకు వచ్చారు. మిర్చి రైతుల పరామర్శ ద్వారా ఎన్నికల్లో ఓటమి తరువాత తొలి పర్యటన చేసారు. ప్రతిపక్షంలో ఉన్న ఏకైక పార్టీ నేతగా తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే కారణంగా అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారు. ఈ సారి బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యే అవకాశం లేదు. అటు కేసీఆర్ కు హోదా ఉన్నా.. అసెంబ్లీకి వెళ్లటం లేదు. ఉగాది నుంచి జగన్ పార్టీ కేడర్ - ప్రజలతో మమేకం అయ్యేలా కొత్త కార్యాచరణ ఖరారు చేస్తున్నారు. అనంతపురం నుంచి జిల్లాల పర్యటనలను ప్రారంభించాలని డిసైడ్ అయ్యారు. ప్రభుత్వం ఈ నెల 28న ప్రవేశ పెట్టే బడ్జెట్ ఏపీ రాజకీయాల్లో కీలకం కానుంది.

**ఇద్దరి టార్గెట్..** ఇప్పుడు కేసీఆర్ - జగన్ ఇద్దరి లక్ష్యం తిరిగి అధికారం దక్కించుకోవటమే. ఇద్దరూ తమ రాష్ట్రాల్లో ప్రభుత్వాల పైన వ్యతిరేకత గురించి ప్రస్తావన చేస్తున్నారు. ముఖ్యమంత్రులుగా ఉన్న సమయం లో ఇద్దరూ ఐక్యంగా ఉన్నారు. కేసీఆర్ తో ఇప్పటికీ జగన్ కు సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. చంద్రబాబు టీడీపీని తిరిగి తెలంగాణలో బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. బీజేపీ నాయకత్వం తెలుగు రాష్ట్రాల్లో చేసే రాజకీయం ఈ ఇద్దరి పైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో, ఢిల్లీ సమీకరణాలను గమనిస్తూ.. తమ రాష్ట్రాల్లో మారుతున్న లెక్కలకు అనుగుణంగా ఈ ఇద్దరు మాజీ సీఎంలు.. కొత్త స్ట్రాటజీలతో తమ ఇద్దరి కామన్ టార్గెట్ అయిన అధికారం కోసం రానున్న రోజుల్లో ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తారనేది ఆసక్తిగా మారుతోంది.

## మన నేతన్నకు భరోసా

- ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య కుదిరిన ఒప్పందం
- ఏపీ, తమిళనాడు మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఎంవోయూ
- ఒప్పంద పత్రాలు మార్చుకున్న ఎండీలు
- ఆప్కో, కో ఆప్టెక్స్ షోరూమ్ లో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాల విక్రయాలు
- పెరిగిన మార్కెట్ తో ఏపీ చేనేత కార్మికులకు మేలు
- ఉత్పత్తులను ఎప్పటికప్పుడు విక్రయించుకునే అవకాశం





**విజయవాడ,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించే లక్ష్యంలో భాగంగా మరో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ ఏజెన్సీలు తమ షోరూమ్ ల్లో రెండు రాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా ఒప్పందం కుదురింది. ఈ ఏడాది రూ. 9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్ లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించింది.

**కో ఆప్టెక్స్ తో ఆప్కో ఒప్పందం...** రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తో ఆప్కో ఒప్పందం చేసుకుంది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత,జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఇరు రాష్ట్రాలకు చేనేత సంస్థలు రూ. 9.20 కోట్ల మేర ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ. 20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కిల్, అరబిందో టైక్స్ టైల్స్ మధ్య రూ. 1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహామూర్తి సంస్థ మధ్య రూ. 50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి...** ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్ మరియు డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో రాష్ట్రానికి చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీనివల్ల ఉత్పత్తవుతున్న సరకును ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతుంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంగా కూడా నెరవేరబోతోంది.

**తమిళనాడు బయ్యర్-సెల్లార్ మీట్ ను ప్రారంభించిన మంత్రి సవిత..** విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం కో ఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను, ధరలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ మేఘాశ్వీరి రవికుమార్, ఏపీ చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, చేనేత సొసైటీలు, పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ వస్త్రాలకు చిహ్నం కో-ఆప్టెక్స్..

- తమిళనాడు చేనేత జౌళి శాఖ మంత్రి ఆర్.గాంధీ





**విజయవాడ,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు కో- ఆప్టెక్స్ చేనేత వస్త్రాలు చిహ్నమని, ఆప్కో, కో ఆప్టెక్స్ షోరూమ్‌లలో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాలను విక్రయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖ మంత్రి ఆర్.గాంధీ అన్నారు. విజయవాడ ఏలూరు రోడ్డులో ఆధునికీకరించిన కో -ఆప్టెక్స్ షోరూంను శుక్రవారం తమిళనాడు చేనేత జౌళి శాఖ మంత్రి ఆర్.గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో చేనేత వస్త్రాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తమిళనాడు ఆధ్వర్యంలోని కోఆప్టెక్స్ షోరూమ్‌లో ఆప్కో వస్త్రాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆప్కో షోరూమ్‌లో కోఆప్టెక్స్ వస్త్రాలు విక్రయించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఎంతోమంది చేనేత కళాకారులు యంత్రాలు వినియోగించకుండా తయారుచేస్తున్న చేనేత వస్త్రాలు వినియోగదారులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారన్నారు. సాధారణ వస్త్రాలతో పోలిస్తే చేనేత వస్త్రాలు ముఖ్యంగా మహిళలు ధరించే చీరలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. మహిళల వస్త్రధారణలో వస్తున్న అధునాతన జీవనశైలి, అభిరుచులకు అనుగుణంగా కోఆప్టెక్స్ సైతం వస్త్రాల డిజైన్లలో మార్పులు చేస్తోందన్నారు. చేనేత వస్త్రాలను ప్రజలకు మరింత చెరువచేసేందుకు కో ఆప్టెక్స్-ఆప్కో ఫ్యాబ్రిక్స్ రెండు సంస్థలు మంత్రుల స్థాయిలో ఒక ఒప్పందం కూడా చేసుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్. తమిళనాడు రాష్ట్రాలలో చేనేతరంగాన్ని ఉపాధిగా చేసుకుని ఎంతోమంది కార్మికులు జీవిస్తున్నారన్నారు. భారతదేశంలో కొన్ని శతాబ్దాలుగా చేనేత రంగం వినియోగదారుల ఆదరాభిమానాలు పొందుతోందన్నారు. చేనేత వస్త్రధారణ మహిళలకు ఎంతో హుందాగా ఉంటుందన్నారు. ఆధునికతరం మహిళల్లో సైతం చేనేత వస్త్రాలపై మక్కువ కలిగించేలా కో ఆప్టెక్స్ నిత్యనూతనమైన వస్త్రాలను రూపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, తమిళనాడు కో-ఆప్టెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ జాకబ్, చీఫ్ జనరల్ మేనేజర్ ఎ.పి.రవి, జనరల్ మేనేజర్ శంకర్, రీజనల్ మేనేజర్ సి.నాగరాజన్, షోరూమ్ మేనేజర్ పి.వేణు, కో- ఆప్టెక్స్ సిబ్బంది, చేనేత వస్త్రాభిమానులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు కేంద్రం పెద్ద పీట

- కేంద్ర ప్రభుత్వం చొరవపై వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం



**అమరావతి,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** సంక్రమించని వ్యాధులైన మధుమేహం, రక్తపోటు మరియు నోటి , రొమ్ము , గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లకు 30 ఏళ్లు పైబడిన వారికి నూరు శాతం కవరేజీని నిర్ధారించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇంటెన్సిఫైడ్ స్పెషల్ ఎన్‌సిడి స్క్రీనింగ్ డ్రైవ్‌ను ప్రారంభించడం పట్ల రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వ్యక్తం చేశారు. తద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తామన్న విషయాన్ని కేంద్రప్ర భుత్వం మరోసారి రుజువు చేసిందని ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన ట్వీట్ లో మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా వర్కర్లు, ఎఎన్ఎంల ద్వా రా ఇంటింటి సర్వే చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇందు కోసం అవసరమైన సామగ్రిని అన్ని కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

## సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- 3,000 కోట్ల బడ్జెట్ తో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు 2 నెలల్లో అమలు చేయాలి
- అద్దెలు, డైట్ చార్జీలు పెండింగ్లో పెట్టవద్దు
- అటవీ భూముల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి
- ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులు హాస్టల్లో పర్యటన నిరంతరం కొనసాగేలా ప్రయత్నించండి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. సంక్షేమ శాఖలో పథకాల అమలుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సంక్షేమ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాల పై సమీక్ష నిర్వహించారు. గత దశాబ్ద కాలంగా పాలించిన వారుఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలు పూర్తిగా పక్కన పెట్టారు. 3,000 కోట్ల బడ్జెట్ తో ఎస్సీ, ఎస్టీ యువతకు రెండు నెలల వ్యవధిలో స్వయం ఉపాధి పథకాలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను కోరారు. ఈ భారీ ఉపాధి పథకాలకు సంబంధించిన ప్రణాళికలను వేను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులు అందరినీ ఆదేశించారు. సంక్షేమ హాస్టల్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలకు సంబంధించి అద్దెలు, డైట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. శాఖల వారీగా ఈ అంశాల్లో ఉన్న బకాయిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బకాయిలకు సంబంధించి శాఖల అధికారులు బాధ్యత తీసుకొని ఆర్థిక శాఖ నుంచి బిల్లులు ఎప్పటికప్పుడు మంజూరు చేయించుకోవాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు సంక్షేమ హాస్టలు, గురుకులాల్లో పర్యటన కార్యక్రమం నిరంతరం కొనసాగేలా సంక్షేమ శాఖ అధికారులు ఫాలో అప్ చేసుకోవాలని సూచించారు. పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ను సంక్షేమ శాఖల అధికారులు నిత్యం ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులకు గుర్తుచేసి కార్యక్రమం విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం వివిధ శాఖల నుంచి ఎస్సీ, ఎస్టీ శాఖలకు రావలసిన నిధులపై కసరత్తు చేసి సీరియస్ గా ఫాలోఅప్ చేయాలని తెలిపారు. కేంద్ర పథకాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించి నిధులు రాబట్టడంలో వేగం పెంచాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అటవీ హక్కుల చట్టం కింద లక్షలాది మంది గిరిజనులకు భూ పంపిణీ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## హెచ్ఎండీఏ ఆశలన్నీ ఆ లక్ష ప్లాట్లపైనే ఎల్ఆర్ఎస్‌తో రూ.1000 కోట్ల ఆదాయం?

- అక్రమ ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంపై హెచ్ఎండీఏ అంచనా
- 25 శాతం కలిసొస్తుందని ధీమా...మార్చి 31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ గడువు

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** అక్రమ ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంపై (ఎల్ఆర్ఎస్ ) హెచ్ఎండీఏ భారీ ఆశలు పెట్టుకొంది. ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీతో పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చే అవకాశాలున్నాయని అంచనా వేస్తోంది. ముఖ్యంగా మార్చి 31తేదీలోపు క్రమబద్ధీకరణ చేయించుకున్న వారికి ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తాజాగా మంత్రులు ప్రకటించడం వల్ల త్వరితగతిన దరఖాస్తులు పరిష్కారమయ్యే అవకాశం ఉంది. ఆ లెక్కన దాదాపు రూ. 1000 కోట్ల వరకు ఆదాయం సమకూరనున్నట్లు హెచ్ఎండీఏ భావిస్తోంది. హెచ్ఎండీఏ పరిధిలోని 7 జిల్లాల్లో దాదాపు 1337 లేఅవుట్లలో 3.20 లక్షల గ్రామపంచాయతీ (జీపీ) ప్లాట్లు ఉండగా ఇందులో లక్ష ప్లాట్ల దరఖాస్తులను పరిశీలించారు. తాజాగా సర్కారు ప్రకటించిన నేపథ్యంలో చాలామంది ముందుకొచ్చి క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉంది.

**200 చదరపు అడుగు స్థలానికి రూ.66 వేల వరకు :** ప్లాట్ల క్రమబద్ధీకరణ ద్వారా ఎంత రాయితీ వస్తుందనేది కీలక ప్రశ్న. ఇక్కడ ఒక ఉదాహరణ తీసుకుంటే. మీకు హెచ్ఎండీఏ పరిధిలో 200చ.అ( చదరపు అడుగుల) స్థలం ఉంది అనుకుందాం. ఇది రెండు వందల నలబై చదరపు గజాలతో సమానం. అక్కడ మార్కెట్ విలువ చదరపు గజానికి రూ. 5000 ఉంటే 200 చ.గ. స్థలం విలువ రూ. 10 లక్షల అవుతుంది. దీనిపై 20 శాతం క్రమబద్ధీకరణ ఫీజు రూ. 2 లక్షలు దానిపై ఓపెన్ స్పేస్ ఛార్జీలు ప్రతి చదరపు అడుగుకి 0.14 శాతం(భూమి) వంతున 33.6 గజాలకు చెల్లించాల్సి ఉంటుంది. ఓపెన్ స్పేస్ రుసుము ప్రతి గజానికి రూ. 2 వేలు(ఇవి మారుతూ ఉంటాయి) అనుకుంటే అదనంగా ఆ ఛార్జీలు రూ. 67,200 వరకు లెక్కతేలుతుంది. ఈ విధంగా మొత్తం క్రమబద్ధీకరణ ఫీజు రూ. 2,67,200 కాగా ఇందులో 25 శాతం రాయితీ అంటే రూ. 66,800. ఇవి పోను రూ. 2,00,400లు చెల్లిస్తే సరిపోతుంది.

# బీసీలను విస్మరించిన పార్టీలకు పుట్టగతులుండవు

● బీసీ కులగణన ద్వారా మరెన్నో అవకాశాలు ● స్థానిక ఎన్నికలలోగా కులగణన చేపట్టాలి ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు



**కాకినాడ,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** బీసీ కులగణన చేపట్టాలని తద్వారా బీసీలకు అన్ని రంగాల్లో మరెన్నో అవకాశాలు లభిస్తాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు పేర్కొన్నారు. బీసీ కులగణన నిర్వహించాలని ప్రధాని మోదీతో పాటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పార్టీలకు ఎన్నికల సమయంలో వినతి పత్రాలను అందించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. బీసీ కులగణన చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇవ్వడంతో దానికి మద్దతు ప్రకటించామని శంకర్రావు తెలిపారు. అందువల్ల కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలోగా బీసీ కులగణనని చేపట్టి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం కాకినాడలోని ఓ ఫంక్షన్ హాల్లో కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం, బీసీ నాయకుల సంఘ సమావేశానికి శంకర్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా నూతనంగా నియమితులైన కార్యవర్గంతో పాటు కాకినాడ జిల్లా సంఘం అధ్యక్షుడు గుత్తుల రమణకు నియామక పత్రాలను శంకర్రావు అందించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికార పక్షాన ఉంటే ఒకలా మారి బీసీలకు నష్టం చేకూర్చారన్నారు. తక్షణమే బీసీలకు కులగణన చేపట్టి బీసీ క్రిమిలేయర్ని ఎత్తి వేయాలని, బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని, బీసీ కులగనను తక్షణమే అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులగనన్న చేపటంలో కొన్ని తప్పుడు విధానాన్ని అనుసరించారని వాటిని సవరించాలని శంకరరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు విశ్వనాథపల్లి శ్రీనివాసరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే నాగేశ్వరరావు, కాకినాడ నగర అధ్యక్షుడు బడే వెంకటకృష్ణ, బీసీ నాయకులు దారపు శిరీష, పంపన రామకృష్ణ, బొంతు శ్రీనివాస్, బత్తుల భవాని, పంతాడి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ఎన్డీఏ కూటమి పాలనకు రెఫరెండం

● ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి ● ఎస్సీ,ఎస్టీ పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో మంత్రి సుభాష్,ఎంపీ హరీష్ మాథుర్

**రామచంద్రపురం,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** పట్టభద్రులారా.. అభివృద్ధికి ఓటెయ్యండి...కూటమి అభ్యర్థికి సహకరించండి.. ఎన్డీఏ కూటమి ఎనిమిది మాసాల పాలన మా ప్రభుత్వానికి రెఫరండంగా భావిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో నియోజవర్గ స్థాయి ఎస్సీ,ఎస్టీ పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణల, కూటమి ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన పట్టబద్రులును ఉద్దేశించి మంత్రి సుభాష్ మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక ఓటర్లు కూటమి ప్రభుత్వానికి కొండంత బాసటగా నిలిచారన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సహకరించాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు, ఎనిమి నెలల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని భేరీజు వేసుకొని పట్టబదులు ఓటెయ్యాలన్నారు. అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రానికి రూ. 6.80 లక్షల కోట్లు పెట్టుబడులు రూపంలో రానున్నాయని, తద్వారా 4.30 లక్షల ఉద్యోగ అవకాశాలు రానున్నయన్నారు. జగన్ పాలనలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, సుమారు 40 పరిశ్రమలు వెనక్కి వెళ్ళిపోయాయి అని విమర్శించారు. జగన్ కు లండన్



మందులు వికటించి ఉండవచ్చని,అందుకే పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని,ఆయనకు మంచి వైద్యం అందించాలని సూచించారు.అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం తగినన్ని నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా విశాఖ ఉక్కుకు వేలకోట్లు కేటాయిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం కాకుండా కాపాడారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉద్యోగులకు జీతాలు,పింఛన్లు సకాలంలో ఇస్తున్నారన్నారు.ఎన్డీఏ కూటమి పాలన ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో ఎస్సీ,ఎస్టీల సంక్షేమం, సబ్ ప్లాన్ నిధులు సైతం దారి మళ్లించారని విమర్శించారు.ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలు సత్వరం అమలు చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పార్టీలో సీనియర్ నాయకుడు, నిబద్ధతకు మారుపేరుగా ఉన్న కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు(1) వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ విజ్ఞులైన పట్టభద్రులంతా తనను బలపరచాలని,మంత్రి సుభాష్,ఎంపీ హరీష్ మాధుర్ లను గెలిపించిన రీతిలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల తదితర సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కూటమి ప్రభుత్వాన్ని సమర్థిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు రవ్వ నాగభూషణం, కాటే సుబ్రమణ్యం,సిరా సురేష్,దూడల శంకర్నారాయణ, ఆకుమర్తి చిన్న తదితరులు మాట్లాడితూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన పథకాలన్నీ గత జగన్ ప్రభుత్వం రద్దు చేయగా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆ పథకాలన్నీ పునరుద్ధరించి అమలు చేస్తూ దళితుల పక్షాన నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,పెద్ద ఎత్తున పట్టబద్రులు పాల్గొన్నారు.తొలుత డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్,బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అమ్మ భాష అమృతం తో సమానం : గబ్బిట దుర్గా ప్రసాద్



**ఉయ్యూరు,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక శివాలయం రోడ్డులోని సరస భారతి అధ్యక్షులు గబ్బిట దుర్గా ప్రసాద్ నివాసంలో నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నేరెళ్ల తేజ పర్యవేక్షణలో లయన్స్ క్లబ్ ప్రతినిధుల బృందం గబ్బిట దుర్గాప్రసాద్, గబ్బిట ప్రభావతి దంపతులను సత్కరించారు. ఈ దంపతుల 61వ వివాహ వార్షికోత్సవం కూడా కావడంతో వారి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో కార్యదర్శి నెల్లి రాంబాబు, ట్రెజరర్ దినవహి ప్రసాద్, లయన్స్ ప్రతినిధులు పోగిరి రాము,నల్లా శ్రీనివాస్,హాసన్ అహ్మద్,నేరెళ్ల కృష్ణ ప్రసాద్ , విశ్రాంత ఉపాధ్యాయులు గబ్బిట రామనాథ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రతినిధులకు సరస భారతి ప్రచురణ ,స్వీయ రచన పుస్తకాలను సాహితీవేత్త దుర్గాప్రసాద్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఏ వ్యక్తి ఎక్కడ జన్మించినా తన మాతృభాషా సంరక్షణ ఒక కర్తవ్యంగా భావించాలని సూచించారు. తెలుగు భాషాభివృద్ధికి , సంరక్షణకు తెలుగువారు చేయాల్సిన కృషిని సరస భారతి అధ్యక్షులు గబ్బిట దుర్గాప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో జాగృతి సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారి గబ్బిట వెంకటరమణ పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారికీ 20 గ్రాముల బంగారు నెక్లెస్, వెండి గిన్నె విరాళం....



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి లంక శ్రీనివాసరావు,ధర్మపత్నీ రత్న జ్యోతి, దుగ్గిరాల మండలం తెనాలి వాస్తవ్యులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికీ సుమారు 20 బంగారు గ్రాములు నెక్లెస్ మరియు 135 గ్రాముల వెండి గిన్నె వస్తువు విరాళంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వర రావుకు శుక్రవారం అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగినది.

# ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు...



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు తూర్పు బజారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో తెలుగు భాష దినోత్సవ వేడుకలుశుక్రవారం ఘనంగా నిర్వహించారు, విద్యార్థులతో తెలుగు తల్లి వేషాధారణతో తెలుగు భాషా ఔ న్న త్యాన్ని చాటి చెప్తూ నృత్యాలు చేయించారు, విద్యార్థుల కు తెలుగు భాష గొప్ప ద నం ప్రధాన ఉపాధ్యాయులు లలిత కుమారి వివరించారు,చైర్మన్ పుల్లయ్య, కిశోర్ బాబు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అంగన్వాడీల శిక్షణా తరగతులు..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** అంగన్వాడీ స్కూల్ లోని పిల్లలకు సులభతరంగా బోధించేందుకు ప్రభుత్వం సపోర్టిం గ్ అండ్ లేర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ పథకం పై శిక్షణ తరగతులు నిర్వహించారు. కెవి ఆర్ జిల్లా పరిషత్ స్కూల్ నందు 83 మంది అంగన్వాడీ లకు మూడు రోజులు మొదట విడతగా శిక్షణా తరగతులు ముగిచాయి, ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉషా, పూర్ణచంద్ర ర రావు,ప్రకాష్, ప్రైమార్,సీఆర్ పీ లు జొన్నలగడ్డ, చిన్న గోపాలరావు,సాంబ శివరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలకు వితరణ అందించిన ఎన్నారై గిరిబాబు వల్లభనేని

**విస్సన్నపేట,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలం పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు లక్ష రూపాయలు ఎన్ఆర్ఐ గిరిబాబు వల్లభనేని ఎస్ ఐ రామకృష్ణకు అందించారు. ఈ కార్యక్రమంలో కలగర లక్ష్మీపురం టిడిపి సీనియర్ నాయకులు వల్లభనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# పేరాబత్తులను గెలిపించాలని ఎంపీ సానా కార్యాలయ నేతలు పిలుపు



**కాకినాడ, ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రులనియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసన మండలికి పంపించాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన కార్యాలయం సిబ్బంది పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ సానా కార్యాలయ సిబ్బంది పత్రిక సమావేశం నిర్వహించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతిక్షణం ఆలోచించే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాల మేరకు పేరాబత్తులకు ఓటు వేయాలని పట్టభద్రులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో న్యూటన్ ఆనంద్, మేక లక్ష్మణరావు, చలపతి, తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలమ్మ గురించి మాట్లాడిన బొత్స కి రాజకీయ భిక్ష పెట్టింది వైఎస్ఆర్

● ఏపీసీసీ రాష్ట్ర ఓబీసీ చైర్మన్ శొంఠి నాగరాజు



**పెడన,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** వైయస్ షర్మిలమ్మ గురించి మాట్లాడే అర్హత బొత్స కి ఏమాత్రం లేదు ప్రజా సొమ్మును దోచుకు తినే బొత్స సత్యనారాయణ ఎక్కడ నిత్యం ప్రజల కోసం కష్టపడుతూ మంచి ప్రజల ప్రభుత్వాన్ని నిర్మించాలి జగన్ జైలు లో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి ఈ వైసిపి ప్రభుత్వానికి అధికారం వచ్చేలా చేసింది షర్మిలమ్మ మాత్రమే అని మర్చిపోయి ఈరోజు నోరు ఉంది అని ఇష్టానికి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. నిత్యం ప్రజల కోసం శ్రమిస్తూ ప్రజల సమస్యలపై పోరాడుతూ అప్పుడున్న జగన్ ప్రభుత్వాన్ని గాని ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వాన్ని గాని నిద్ర లేకుండా చేస్తున్నధి కేవలం వైఎస్ షర్మిలమ్మ మాత్రమే గడిచిన 5 సంవత్సరాలలో మొద్దు నిద్ర పోతూ ప్యాలెస్ లకి మాత్రమే అక్కితం అయ్యి కనీసం అవసరాలు కూడా ప్రజలకి తీర్చలేని స్థితికి దిగజారిపోయే రాష్ట్ర సంపద ప్రజా సంపద పందికొక్కుల్లా తిన్నారని ఎద్దేవా చేసారు.ప్రజలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి నీ చూసి అంతటి మహనీయుడు కొడుకు కాబట్టి జగన్ ని నమ్మి అధికార ఇస్తే ఎ మాత్రం పని చేయకుండా రాష్ట్ర సంపదని దోచుకుతిన్నారు 5 సంవత్సరాలు కుంభకర్ణుల లెక్క నిద్రపోయారు తండ్రి ఆశయాన్ని బిజెపికి అమ్మేసి బిజెపికి దత్తపుత్రుడుగా మారి ప్రజాసంపదని దోపిడీ చేశారని శొంఠి అన్నారు.రాజశేఖర్ రెడ్డి ని నమ్మి రాజశేఖరెడ్డి తనయుడు అంటే ఆయనలాగా పరిపాలిస్తారు ఆయన లాగే ప్రజలకి మంచి చేస్తారు అనే భావంతో ఎన్నడూ లేని విధంగా 151 యొక్క స్థానాలు ఇస్తే ఏమాత్రం పనిచేయకుండా ప్రజా సంపదను దోచుకున్నారు కాబట్టి కేవలం 11 స్థానాలకి మిమ్మల్ని పరిమితం చేశారు రాష్ట్ర ప్రజలు చివరికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా మీకు బుద్ధి చెప్పారు రాష్ట్రంలో గాని కేంద్రంలో గాని ప్రజా సమస్యలపై పోరాడుతున్నది ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం వైఎస్ షర్మిలమ్మ మాత్రమే ప్రశ్నిస్తున్నారు ప్రజల కోసం పోరాడుతున్నారన్నారు.మర్రి వైసిపి నేతలు అక్కడ ధక్కుంటున్నారు ప్రజల పక్షాన పోరాడకుండా అధికారం లో ఉన్నప్పుడు కలుగులోనే ఉన్నారు అధికారం పొయ్యక కలుగు లోనే ఉన్నారన్నారు.వైసిపి నేతలు అసెంబ్లీ కి వెళ్ళాలి అని కోరితే ప్రజల పక్షాన నిలబడాలి అని అడిగితే వ్యక్తిగత అజెండా అంటూ వైసిపి నేతలు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదం ఉందన్నారు. గతం మర్చిపోయే నోరు అదుపులో పెట్టుకోకపోతే రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ శ్రేణులు అంతా మీ ఇంటిని ముట్టడించాల్సిన పరిస్థితి వస్తది అని నాగరాజు హెచ్చరించారు.

# క్రైస్తవ వివాహ రిజిస్టార్ గా ఫ్రాన్సిస్..



**ఆత్రేయపురం,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖలో వివిధ హోదాలలో విశిష్ట సేవలు అందించి జాయింట్ డైరెక్టర్ గా పదవి విరమణ చేసిన పాస్టర్ ఫ్రాన్సిస్ కు క్రైస్తవ వివాహ రిజిస్టర్ గా లైసెన్సు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కాటి హర్షవర్ధన్ శుక్రవారం నాడు జీవో ఎంఎస్ 22 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ప్రకారం భారతీయ క్రైస్తవ వివాహ చట్టం 1872 ప్రకారం పది సంవత్సరాలు పాటు క్రైస్తవ వివాహాలు జరిపేందుకు లైసెన్సు మంజూరు చేశారు. ఆత్రేయపురం మండల కేంద్రంగా క్రైస్తవ వివాహ రిజిస్టర్ గా ఫ్రాన్సిస్కు వివాహ లైసెన్స్ మంజూరు చేయడం పట్ల పలు క్రైస్తవ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఫ్రాన్సిస్ తండ్రి ఎం వడ్డెయ్య కోస్తా ప్రాంతంలో పెంతుకోస్తు క్రైస్తవ నాయకునిగా విశిష్ట సేవలు అందించి పలు సంఘాలను ఏర్పరిచారు. వారి కుమారునిగా గత ఐదు సంవత్సరాలుగా ఆత్రేయపురంలోని అపోస్టలిక్ పెంతుకోస్తు క్రైస్ట్ టెంపుల్ ఆధ్వర్యంలో సంఘ కార్యక్రమాలను ఫ్రాన్సిస్ నిర్వహిస్తున్నారు

# అంగరంగ వైభవంగా అభయ ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం

● స్వామివారి పట్టు వస్త్రాలు సమర్పించిన ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుడిమెళ్ల దిలీప్ కుమార్ ఆచార్యుల సమక్షంలో ఉదయం స్వామివారి పంచామృత అభిషేకం, నవరసాభిషేకం, సింధూరాభిషేకం, పుష్పాభిషేకాలు వేడుకగా జరిగాయి.అనంతరం గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం, ఆంజనేయ హోమం, శాంతి హోమం వంటి వైదిక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం లక్ష తమలపాకులతో సహస్రనామ గంధ సింధూర పూజ నిర్వహించి, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ వేడుకల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకట్రావును ఆలయ కమిటీ, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా, వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు.

# వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బత్తుల



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ నాయకుడిగా, జగ్గయ్యపేట నియోజకవర్గంలో సేవ తత్పరుడుగా పేరు ఉండి, పార్టీకి క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, విధేయుడు గా, మైనింగ్ కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ గా, పలు రకాలుగా సేవలందించిన జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన బత్తుల రామారావు కి వైసీపీ అధిష్ఠానం ప్రస్తుతం వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక చేయటం పట్ల నియోజకవర్గంలోని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు,తన ఎన్నిక పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ కి ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి కి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వైసిపి మండల పార్టీ అధ్యక్షుడిగా పొన్నం కోటేశ్వరరావు నియామకం



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో గుమ్మడిదురు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు పొన్నం కోటేశ్వరరావు ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన మండల పార్టీ అధ్యక్షుడిగా నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు నేతృత్వంలో మండల వైసీపీ నాయకులతో కలిసి గురు వారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్త న్నీర్ నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన మండల పార్టీ అధ్యక్షులు పోన్నం కోటేశ్వరావు కి పార్టీ కండువాతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో సీనియర్ నాయకులు ప్రజలు గుర్తింపబడిన వ్యక్తి పొన్నం కోటేశ్వరరావు ని ఎన్నుకోవడం స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారని, పార్టీ కార్యకర్తలు నాయకులు సమస్యల పై ప్రతి క్షణం అందుబాటులో ఉండాలి అని, అందరూ సమిష్టిగా కలిసి పని చేయాలని, మండలంలో నాయకుల్ని కలుపుకొని పోవాలని తెలియజేశారు.పొన్నం కోటేశ్వరావు మాట్లాడుతూ పార్టీలో నన్ను గుర్తించి ఇంతటి అవకాశం ఇచ్చినందుకు నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరావు కి మరియు మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు, పార్టీలో క్రమం తప్పకుండా సాయ శక్తుల కృషి చేసి, పార్టీ బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర బీసీ విభాగ కార్యదర్శి బత్తుల రామారావు, గ్రామ సర్పంచ్ నక్క కమలమ్మ, సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రేమూరి ప్రవీణ్ కుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు పోపూరి రామ కోటేశ్వరరావు, ఎంపీటీసీ బారు అచ్యుతరావు, మాజీ ఎంపీటీసీ పొన్నం శివాజీ, అనిగండ్లపాడు గ్రామ సర్పంచ్ బోశెట్టి బ్రహ్మం, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, కనకదుర్గ దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నంబూరి రవి, మాజీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు దేరంగుల శ్రీను, వ్యవసాయ మార్కెట్ యాడ్ మాజీ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, ఉన్నం శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు వేమూరి శేషగిరిరావు, జీతం వెంకటేశ్వర్లు, మలవరపు వేదాద్రి, మాజీ సొసైటీ అధ్యక్షుడు పిడికిడి కోటేశ్వరరావు, వూట్ల లక్ష్మయ్య, పలజీ వెంకటరమణ, పట్టణ కార్మిక విభాగా అధ్యక్షులు గంగోలు వినోద్ కుమార్, పట్టణ ప్రచార కమిటీ విభాగ అధ్యక్షులు గోగుల వెంకయ్య, పట్టణ యువజన విభాగ కార్యదర్శి గోట్టిపాల సురేష్ , కార్యకర్తలు, మహిళా నాయకులు, గ్రామ నాయకులు, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి ఎన్టీఆర్ జిల్లా వీవర్స్ వింగ్ అధ్యక్షునిగా తంగెళ్లమూడి



**కంచికచర్ల,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకంలో భాగంగా కంచికచర్లకు చెందిన వైయస్సార్సీపీ నాయకులు తంగెళ్ళమూడి రామారావును వీవర్స్ వింగ్ అధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నేడు ఒక ప్రకటన జారీ చేసింది. సుదీర్ఘకాలంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న తంగెళ్లమూడి పార్టీ కోసం విశేష కృషి చేశారు.తన నియామకానికి కృషి చేసిన నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావుకు,ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కు, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ కు తన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తంగెళ్ళమూడి ఈ సందర్భంగా తెలిపారు. వీవర్స్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన తంగెళ్ళమూడి రామారావుని పలువురు అభినందించారు.

# సచివాలయంలో అందించే సేవలను ప్రజలకు తెలపండి

● చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి



**నందిగామ,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) :** పురపాలక సంఘ కార్యాలయం నందు శుక్రవారం నియోజకవర్గ శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు వార్డు ఎడ్యుకేషన్ & డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలతో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సమావేశమ య్యారు.ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాల నందు మిడ్ డే మీల్స్ ను వారానికి రెండుసార్లు తప్పనిసరిగా పర్యవేక్షించవలసిందిగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించవలసిందిగా చైర్పర్సన్ ఆదేశించారు. పాఠశాల ఆవరణ మరియు టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు.సచివాలయంలో ఉన్న సేవల గురించి ప్రజలకు తెలియచేసి వారు ఇచ్చిన అర్జీలను వెంటనే కన్సల్ డిపార్ట్మెంటుకు పంపించి సమస్యలను పరిష్కరించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు సచివాలయ సిబ్బంది కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# బిడిపిఎస్ సలీమ్ ఖాన్ ఆధ్వర్యంలో చీకటి కార్తీక్ కు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)కొత్తగూడెం, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా గెలిచి ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన చీకటి కార్తీక్ ను కాంగ్రెస్ నాయకులు బిడిపిఎస్ అధినేత సలీమ్ ఖాన్ ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు సాధిక్, ఉమర్, అక్బర్, బాబుల్, అస్లాం, ఇస్మాయిల్ భాయ్ తదితరులు చీకటి కార్తీక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# హెచ్ఎండీఏ ఆశలన్నీ ఆ లక్ష ప్లాట్లపైనే

**ఎల్ఆర్ఎస్‌తో రూ.1000 కోట్ల ఆదాయం?**

**అక్రమ ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంపై హెచ్ఎండీఏ అంచనా**

**25 శాతం కలిసొస్తుందని ధీమా...మార్చి 31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ గడువు**

ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)అక్రమ ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంపై (ఎల్ఆర్ఎస్ ) హెచ్ఎండీఏ భారీ ఆశలు పెట్టుకొంది. ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీతో పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చే అవకాశాలున్నాయని అంచనా వేస్తోంది. ముఖ్యంగా మార్చి 31తేదీలోపు క్రమబద్ధీకరణ చేయించుకున్న వారికి ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తాజాగా మంత్రులు ప్రకటించడం వల్ల త్వరితగతిన దరఖాస్తులు పరిష్కారమయ్యే అవకాశం ఉంది. ఆ లెక్కన దాదాపు రూ.1000 కోట్ల వరకు ఆదాయం సమకూరనున్నట్లు హెచ్ఎండీఏ భావిస్తోంది. హెచ్ఎండీఏ పరిధిలోని 7 జిల్లాల్లో దాదాపు 1337 లేఅవుట్లలో 3.20 లక్షల గ్రామపంచాయతీ (జీపీ) ప్లాట్లు ఉండగా ఇందులో లక్ష ప్లాట్ల దరఖాస్తులను పరిశీలించారు. తాజాగా సర్కారు రాయితీ ప్రకటించిన నేపథ్యంలో చాలామంది ముందుకొచ్చి క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉంది.200 చదరపు అడుగు స్థలానికి రూ.66 వేల వరకు : ప్లాట్ల క్రమబద్ధీకరణ ద్వారా ఎంత రాయితీ వస్తుందనేది కీలక ప్రశ్న. ఇక్కడ ఒక ఉదాహరణ తీసుకుంటే. మీకు హెచ్ఎండీఏ పరిధిలో 200చ.అ( చదరపు అడుగుల) స్థలం ఉంది అనుకుందాం. ఇది రెండు వందల నలభై చదరపు గజాలతో సమానం. అక్కడ మార్కెట్ విలువ చదరపు గజానికి రూ.5000 ఉంటే 200 చ.గ. స్థలం విలువ రూ.10 లక్షల అవుతుంది. దీనిపై 20 శాతం క్రమబద్ధీకరణ ఫీజు రూ.2 లక్షలు దానిపై ఓపెన్ స్పేస్ ఛార్జీలు ప్రతి చదరపు అడుగుకి 0.14 శాతం(భూమి) వంతున 33.6 గజాలకు చెల్లించాల్సి ఉంటుంది. ఓపెన్ స్పేస్ రుసుము ప్రతి గజానికి రూ.2 వేలు(ఇవి మారుతూ ఉంటాయి) అనుకుంటే అదనంగా ఆ ఛార్జీలు రూ.67,200 వరకు లెక్కతేలుతుంది. ఈ విధంగా మొత్తం క్రమబద్ధీకరణ ఫీజు రూ.2,67,200 కాగా ఇందులో 25 శాతం రాయితీ అంటే రూ.66,800. ఇవి పోను రూ.2,00,400లు చెల్లిస్తే సరిపోతుంది.

# మడూరు ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య**



తొర్రూర్ ఫిబ్రవరి 21(వార్తా ప్రభ)ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని తొర్రూర్ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. శుక్రవారంమండల ప్రాథమిక పాఠశాల నాంచారి మడూరు జయంతి కాలనీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని , పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాంచారి మడూరు జయంతి కాలనీ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవీందర్,సిఆర్పి డి వీణ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలి

**వేములవాడ, ఫిబ్రవరి 21: (వార్తా ప్రభ)** వేములవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా 3వ మహాసభను మహాలక్ష్మి వీధిలోని గుమ్మి పుల్లయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సభకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, రాష్ట్ర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, బిల్డింగ్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంచార్జి ఏఐటీయూసీ టేకుమల్ల సమ్మయ్య, రాంబాబు, పిట్టల సమ్మయ్య, జిల్లా సీపీఐ కార్యదర్శి కామ్రేడ్ గుంటి వేణు హాజరైయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు థంబ్ సిస్టం రద్దు చేయాలని, నూతన లేబర్ కార్డులు ఇవ్వాలని, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని అన్నారు. సహజ మరణం 5 లక్షలు, ఆక్సిడెంట్ 10 లక్షలు,55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్,డెలివరీ 50 వేలు,మ్యారేజ్ 1 లక్ష,అర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూంలు,అడ్డాల వద్ద విశ్రాంతి గదులు, మౌలిక వసతులు కల్పించాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పాత లేబర్ కార్డులను రెన్యూవల్ చేయాలని, రేషన్ కార్డునే ఫ్యామిలీ మెంబర్ కార్డుగా గుర్తించాలని తెలిపారు. కార్మికుల నామినికి బెనిఫిట్స్ అందించాలని, దహన సంస్కారం ఖర్చు 20 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో శేరి లింగంపల్లి ని రాష్ట్రంలో ముందు వరసలో ఉంచుతాము-శాసనసభ్యులు గాంధీ

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 21 (వార్తాప్రభ):కొండాపూర్ డివిజన్ పరిధిలోని,మాదాపూర్ విలేజ్ లోని,గఫూర్ నగర్ లోని జీహెచ్ఎంసీ పార్కు వద్ద రూ.11.55 లక్షలు (పదకొండు కోట్ల ఏభై ఐదు లక్షలు) రూపాయలు అంచనా వ్యయంతో,స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) కు స్థానిక నాయకులతో కలసి,పిఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,సీనియర్ నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఒక ఫైనాన్సియల్ క్యాపిటల్ నియోజకవర్గమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటూ వచ్చామని,ఇక ముందు కూడా మరింతగా అభివృద్ధి పథంలో తీసుకోని వెళతామని అన్నారు.కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ ఒక హైటెక్ డివిజన్ గా పేరు గాంచిదని,ఈ డివిజన్ లోని సాఫ్ట్వేర్ కంపెనీలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు.ఒకప్పటి బస్తిలు ఇప్పుడు మౌలిక వసతులతో కూడిన కాలనీలుగా అభివృద్ధిగా చెందాయని అన్నారు.అదే స్థాయిలో గ్రేటర్ కమ్యూనిటీ కాలనీలు పెరిగాయని అన్నారు. కొండాపూర్ డివిజన్ ను మరింతగా అభివృద్ధి చేసి, శేరిలింగంపల్లి నియోజకవర్గం ను



తెలంగాణ రాష్ట్రంలోను ప్రథమ స్థాయిలో నిలబెట్టటానికి కృషి చేస్తామని అన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ,కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్,మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్,ఊట్ల కృష్ణ,మల్లెల శ్రావణ్ యాదవ్,ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్,కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్,మంగళరాపు తిరుపతి, శ్రీనివాస్ చౌదరి,బుడుగు తిరుపతి రెడ్డి,రజనీకాంత్,నరేష్ ముదిరాజ్, లవినయ్, పిఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

**: మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి**





మల్కాజిగిరి:ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు శుక్రవారం మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ అధికారులతో వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే అనుమతితో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని నీటి సరఫరా ,నీటి సమస్యలపై మాట్లాడారు.రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, మురికివాడల్లో లలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు పాడైపోయిన బోర్లను మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్,డి జి ఎం ఆశ్రిత,మేనేజర్ నవీన్, కార్పొరేటర్ సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, నాయకులు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు

# కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆహ్వానం

కీసర, ఫిబ్రవరి,21:(వార్తా ప్రభ)మహాశివరాత్రి సందర్భంగా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మరియు దేవాలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శుక్రవారం నాడు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాడి అంజి రెడ్డి, పౌండర్ ట్రస్టీ సభ్యులు తటాకం రమేష్ శర్మ, తటాకం ఉమాపతి శర్మ,తటాకం వెంకటేష్ శర్మ, దేవాలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు జూపల్లి సాయిలు, ఎం. ముత్యాలు, నల్ల మధుసూదన్ రెడ్డి, రెడ్డబోయిన ప్రవీణ్ ముదిరాజ్, కందాడి రాజిరెడ్డి, పోచబోయిన రాజు యాదవ్, శమల అమరేందర్, దుండిగళ్ళ దుర్గా ప్రసాద్ గౌడ్, నల్లోల కుమార్, సగ్గు అనిత, రాపోలు శంకరయ్య, పాముకుంట ప్రభాకర్ గౌడ్, కె.కృష్ణా రెడ్డి, కీసర మాజీ ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ, మరియు యువ నాయకులు భాను శర్మ, తదితరులు పాల్గొన్నారు.







# సైబర్ నేరస్తుడు అరెస్టు

కోరుట్ల, ఫిబ్రవరి,21:(వార్తా ప్రభ:గత ఏడాది మే నెలలో నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన విద్యార్థి మామిడాల నితీష్ కుమార్ ను ఉన్నత చదువుల కొరకు లండన్ లోని ఓ యూనివర్సిటీలో సీటుకోసం ప్రయత్నం చేస్తాననిమోసగించిన కేసులో కృష్ణ యాదవ్ ఆనే సైబర్ నేరస్తుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మెట్ పల్లి పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైబర్ నేరస్తుడి వివరాలు వెల్లడించారు.సెల్ ఫోన్ లోని టెలిగ్రామ్ యాప్ ద్వారా లండన్ లో ఉన్న ఒక వ్యక్తి తనకు తానుగా షణ్ముఖ కృష్ణ యాదవ్ అను వ్యక్తి నివాసం ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి అని ఫోన్ లో పరిచయం చేసుకొని నితీష్ కుమార్ తో స్నేహం చేసుకున్నాడు. తాను లండన్ లో చదివి, ఉద్యోగం చేస్తున్నానని నమ్మ బాల్లకి, మాయమాటలతో నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించిలండన్ కి వచ్చి ఇండియా డబ్బులతో ఫీజు కడితే ఎక్కువ ఖర్చు అవుతుందని, నా బ్యాంక్ అకౌంట్ తిరుపతిలో ఉన్నదని (బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి టౌన్) అని వ్రాసి ఉన్న బ్యాంకు పాస్ బుక్ తోపాటు పాస్ పోర్ట్ కూడా నితీష్ కుమార్ కు వాట్సప్ ద్వారా పంపి, ఆ అకౌంట్లోనీవు డబ్బులు వేస్తే, ఇక్కడికి వచ్చిన తర్వాత నేను లండన్ కరెన్సీ తో మార్పిడి చేసి యూనివర్సిటీ ఫీజు డబ్బులు కడతానని చెప్పగా, కృష్ణా యాదవ్ చెప్పగా, నితీష్ కుమార్ తన తల్లిదండ్రులకు ఒప్పించి, డబ్బులు అప్పు తీసుకొని కృష్ణ యాదవ్ సంబంధించిన తిరుపతి లో ఉన్న బ్యాంక్ అకౌంట్ కి ముత్యంపేట గ్రామంలోని నితీష్ కుమార్ తల్లి మామిడాల లత అకౌంట్ నుండి ఇండియన్ బ్యాంకు ద్వారా రూపాయలు 5,75,000 ఒకసారి, నితీష్ కుమార్ అకౌంట్ నుండి 25 వేలు,మొత్తం 6 లక్ష రూపాయలు పంపించారన్నారు.కాగా లండన్ లో ఉన్న కృష్ణ యాదవ్ సీట్ కోసం డబ్బులు కట్టినట్లు నితీష్ కుమార్ కు రసీదు పంపుతానని చెప్పి,పెంపకం పోవడంతో అతను ఫోన్ ద్వారా సంప్రదించ పోవడంతో తోపాటు సెల్ ఫోన్ ఆఫ్ చేశాడన్నారు.ఎన్నిసార్లు ప్రయత్నించినా మాట్లాడనందు ననితీష్ కుమార్ మోసానికి గురి అయినట్టు గ్రహించి మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని, అప్పటి ఎస్ ఐ కేసు నమోదు చేసి, కృష్ణ యాదవ్ పై కోర్టు నుండి పర్మిషన్ తీసుకుని జిల్లా ఎస్పీ ద్వారా ఎల్ ఓ సి పంపించారన్నారు. తర్వాత కొద్ది రోజులకు నితీష్ కుమార్ తల్లిదండ్రులు డబ్బులు జమ చేసి ఇవ్వగా లండన్




వెళ్లిపోయి చదువుకుంటూ, అక్కడ కూడా కృష్ణ యాదవ్ గురించి వెతకగా ఎక్కడ దొరకలేదన్నారు.20 ఫిబ్రవరి 2025 న కృష్ణ యాదవ్ లండన్ నుండి విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కి రాగా ఎయిర్ పోర్ట్ లో కృష్ణ యాదవ్ ని గుర్తించి పట్టుకొని ఇమిగ్రేషన్ డిపార్ట్మెంట్ అధికారులు,మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలుపగా, వెంటనే హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కి మల్లాపూర్ ఎస్సై రాజుని పంపగా సాయంత్రం నాలుగు గంటలకు ఎయిర్ పోర్ట్ లో ఇమిగ్రేషన్ అధికారుల అనుమతితో కృష్ణ యాదవ్ ని అదుపులోనికి మెట్ పల్లికి తీసుకువచ్చి విచారించగా, తాను ఆరు లక్షల రూపాయలు నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి తన అకౌంట్లో డబ్బులు వేయించుకొని డబ్బులు తండ్రి జయరామయ్య ద్వారా నేను లండన్ కు తెప్పించుకొని వాడుకున్నట్లు కృష్ణ యాదవ్ తెలుపడన్నారు.అలాగే తండ్రి కూడా నేరానికి సహకరించాడని తన నేరం ఒప్పుకొనగా, కృష్ణ యాదవ్ పై వివిధ సెక్షన్ల ప్రకారం కేసులు పెట్టి, మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుతున్నట్లు సీఐ తెలిపారు... ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 కి ఫోన్ చేయాలని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్సై రాజులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి విషమం..?



హైదరాబాద్: ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) బీఆర్ఎస్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది.. మాగంటి గోపీనాథ్ గత కొద్ది రోజులుగా కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధ పడుతున్న సంగతి తెలిసిందే. దీంతో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స తీసుకుంటున్నారు. అయితే, గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి మరింత విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. గత నాలుగు రోజుల నుంచి ఆయన పరిస్థితి చాలా క్రిటికల్‌గా ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కానీ ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అనధికారికంగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. నిన్న మధ్యాహ్నం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. కేసీఆర్ ఏఐజీ ఆస్పత్రికి వెళ్లడానికి కారణం వైద్య పరీక్షలు కాదని గోపీనాథ్ ను పరామర్శించడానికని తెలుస్తోంది. కిడ్నీ సమస్యే కారణమా..? కొన్నాళ్ల క్రితం అనారోగ్యం కారణంగా ఆస్పత్రికి వెళ్లగా.. కిడ్నీ ఫెయిల్యూర్ అని పరీక్షల్లో తేలింది. అప్పటి నుంచి ట్రీట్ మెంట్ తీసుకుంటూనే ఉన్నారు..

# మహా శివరాత్రి మహోత్సవానికి ఎమ్మెల్యే కు ఆహ్వానం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన శ్రీశ్రీశ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల 24వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... స్వామి వారి కృపా కటాక్షములతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించడంలో తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి చందు, ప్రభాకర్, నాగరాజు పటేల్, నరేష్, మహేష్, వైభవ్, పవన్, శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 21 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 132 - జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం కమిటీ సభ్యులు శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల 27వ నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే ని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రూపొందించిన బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో గౌరిగే బాలప్ప, ఎల్లప్ప, జీతయ్య, వెంకటేష్, ఆంజనేయులు గౌరిగే బాల మల్లేష్, కాలే నగేష్, కోట బాల మల్లేష్, కాలే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళిక రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

బెల్లంపల్లి ఫిబ్రవరి 21 (వార్తాప్రభ)రానున్న వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావుతో కలిసి కార్యాలయ రిజిస్టర్లు, ప్రజాపాలన సేవా కేంద్రాలనుపరిశీలించి వేసవిలో త్రాగునీటి సరఫరా నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# ఎడిటోరియల్

## ఇప్పటికీ 'తాడేపల్లి గేటు' దాట లేకపోతున్నట్టేనా..!

వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యం ఉంటుందని.. గతంలో చేసిన పొరపాట్లు ఇకపై జరగబోవని .. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ పదే పదే చెప్పిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం.. ఆయన కొన్నాళ్లు రెస్టు తీసుకుని.. తర్వాత నిర్వహించిన నియోజకవర్గాల ఇంచార్జ్‌ల సమావేశంలో ఇదే విషయాన్ని చెప్పుకొచ్చారు. దీంతో క్షేత్రస్థాయిలో తమకు గౌరవం లభిస్తుందని.. నాయకులు, కార్యకర్తలు కూడా లెక్కలు వేసుకున్నారుమరీ ముఖ్యంగా తాడేపల్లి ప్యాలస్‌కే పరిమితమై.. గతంలో నాయకులు, కార్యకర్తలు వచ్చినా.. తాను బయటకు రాకుండా వ్యవహరించిన తను మారుతున్నట్టు సంకేతాలు ఇచ్చారు. ఎప్పుడు ఎవరైనా తన వద్దకు రావొచ్చని కూడా ఆయన సూచించారు. దీంతో పలు నియోజకవర్గాలకు చెందిన నాయకులు గత నాలుగు రోజులుగా పార్టీ కార్యాలయానికి వస్తున్నారు.తమ తమ నియోజకవర్గాల్లో జరుగుతున్న పరిణామాలపై వారు వినతులు సమర్పించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే.. చిత్రంగా ఇప్పుడు కూడా.. జగన్ తన తీరును ఏమాత్రం మార్చుకోలేదు. గతంలో వ్యవహరించినట్టే ఇప్పుడు కూడా వ్యవహరిస్తున్నారు. వైసీపీ నాయకులు తాడేపల్లి గేటును దాటలేని పరిస్థితి ఇప్పుడు కూడా ఉంది. కార్యకర్తలు, నాయకుల కోసం.. ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటు చేసి.. దానిలో ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని ఏర్పాటు చేశారు. ఆయన, ఆయనకు కేటాయించిన పీఏలు మాత్రమే నాయకులు, కార్యకర్తలను పలకరిస్తున్నారు. అంటే.. ఇప్పుడు కూడా తాడేపల్లి ద్వారాలు.. తెరుచుకోవడం లేదన్నది సుస్పష్టం. వచ్చిన నాయకులు, కార్యకర్తలను కూడా.. తమ తమ స్థాయిలను బట్టి.. వేర్వేరు ద్వారాల గుండి లోపలికి అనుమతిస్తున్నారు. ఈ పరిణామాలతో వారంతా విసిగిపోతున్నారు. పైగా.. జగన్ కనిపిస్తాడని అనుకున్నవారు కూడా.. సజ్జల కనిపించడంతో విస్మయం వ్యక్తం చేసి.. పెదవి విరుస్తున్నారు. ఇప్పుడు కూడా తమకు జగన్ కనిపించడం లేదని ఆవేదనతో.. తాము వచ్చిన సంగతిని సజ్జలకు వివరించి తిరుగు పయనం పడుతున్నారు. సో.. ఇదీ జగన్ 2.0 సంగతి..!

## ఎన్డీయే ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం ప్రచారం

**పాఠశాలల్లో ప్రచార కరపత్రాలు పంపిణీ చేసిన నాగుల్ మీరా, ఫతావుల్లాహ్, ఎమ్.ఎస్.బేగ్**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ తొలి ప్రాధాన్యతా ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి నాయకులు.శుక్రవారం 54, 53 డివిజన్ల లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ హై స్కూల్, మహమ్మద్ అలీ పురం పాఠశాల తో పాటు మరో ఉర్దూ పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27వ తేదీ జరగబోయే ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఎన్టీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టిడిపి సీనియర్ నాయకులు కోగంటి రామారావు ఉపాద్యాయులకు ఎన్నికల కరపత్రాలు పంపిణీ చేసి మొదట ప్రాధాన్యత ఓటుగా 1 అంకె వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ, జనసేన కార్పొరేటర్ అత్తులూరి పెద్దబాబు, 54వ డివిజన్ అధ్యక్షుడు షేక్ సలీం, 55వ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ జాహిద్, టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా,ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు షేక్ నాగూర్, గుర్రం కొండ , మాజీ కార్పొరేటర్ సుఖాసీ సరిత, పల్లిపోగు ప్రసాద్,తాజ్జుద్దీన్, బిజెపి నాయకులు దాడి అప్పారావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రచార కరపత్రాన్ని అందజేత కార్యక్రమం

**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 21(వార్తాప్రభ)**ఈనెల 27వ తారీఖున ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు, టిడిపి యూనిట్ ఇంచార్జ్ మరియు ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ ఇంచార్జ్ చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాపులపాడు మండలం,కాకులపాడు గ్రామంలో ఓటు హక్కు నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్స్ అందరినీ నేరుగా కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రచార కరపత్రాన్ని అందజేస్తూ, ఆయనకు ప్రథమ ప్రాధాన్యత ఓటును వేయవలసిందిగా అభ్యర్థించారు.



# ముమ్మరంగా సాగుతున్న సి సి రోడ్డు నిర్మాణ పనులు

- సి సి రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షించిన బొమ్మసాని,రూరల్ ఏ ఈ నందమూరి
- అస్త్ర అపార్ట్మెంట్,సాయి అమరావతి హైట్స్, విఘ్నేష్ హైట్స్ అపార్టుమెంట్లకు ఇక రాజమార్గమే





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి పడమరవైపు అపార్ట్మెంట్స్ వాసులకు ఇకనుండి రాజమార్గమే.. ఇటీవలే రూ 44 లక్షల 35 వేల వ్యయంతో పక్కా సి సి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన విషయం తెల్సిందే. ప్రస్తుతం డ్రైనేజీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మార్చి నెల కల్లా సి సి రోడ్డు పూర్తి స్థాయిలో రూపుదిద్దుకొంటోంది. ఈ క్రమంలో ఇక్కడ అభివృద్ధి పనులను భుజాన వేసుకున్న రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, విజయవాడ రూరల్ ఏ ఈ నందమూరి శివరామకృష్ణ శుక్రవారం ఉదయం అభివృద్ధి పనులు తీరును స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బొమ్మసాని సుబ్బారావు స్థానిక విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. అపార్ట్మెంట్ వసూలకు మరో శుభవార్త చెప్పారు.ఇప్పటి వరకు ప్రధాన మార్గంలో మాత్రమే సి సి రోడ్డు వేస్తున్నట్లు చెప్పుకొంటూ వచ్చిన ఆయన అస్త్ర అపార్ట్మెంట్, విఘ్నేష్ హైట్స్ అపార్ట్మెంట్స్ కి తూర్పు ముఖంగా ఉన్న రోడ్డు కూడా పక్కా సి సి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు బొమ్మసాని సుబ్బారావు ప్రకటించారు. అంతే గాకుండా ఈ ప్రాంతంలో ఉన్న అన్ని అపార్ట్మెంట్ వాసులకు తాగునీటి సమస్య పరిష్కారంలో భాగంగా కృష్ణా నది నుండి తాగునీరు అందించే ప్రక్రియ త్వరలోనే మొదలౌతుందని సుబ్బారావు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలుత వీధి దీపాలు, తదుపరి సి సి రోడ్లు, ఇంకొన్నాళ్ల లో తాగునీటి సౌకర్యం కల్పించడం తమ అదృష్టమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఎడతెరిపి లేకుండా హెల్మెట్ లేనివారికి జరిమానాలు సరే.....

# సర్వర్లు మొరాయింపు లేకుండా సామర్థ్యం పెంచండి మహాశయా

- ఉదయం 11గంటలు దాటితే సర్వర్లు రింగు రింగులే....
- ఉదయం 9 గంటల లోపు వాహనాలు ఆపితే పోలీసులకు శాపనార్థాలే.....





(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెల్మెట్ వినియోగదారుల్లో నూటికి 90 శాతం ఫలితాలు వచ్చాయని పోలీసు ఉన్నతాధికారులు గర్వంగా చెప్పుకునే స్థాయిలో పోలీసులు జరిమానా విధించడం వినడానికి బాగానే ఉంది కానీ అదే పోలీసులు వేళాపాళ లేకుండా రోడ్డు పక్కన కాపుకాసి జరిమానా విధించడం పట్ల వాహన చోదకులు పోలీసులకు పెట్టే శాపనార్థాలు, తిట్లు వినడానికి పరమ చండాలంగా ఉంటున్నాయనేది ఉన్నతాధికారులు గ్రహించాలి. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ సమస్యలకు పరిష్కారం గాలికి వదిలేశరనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పైగా ఖచ్చితంగా స్కూల్ బెల్ మోగినట్టు పిల్లలు స్కూలుకు, ఉద్యోగులు విధులకు వెళ్లే సమయంలోనే ఉదయం 9 గంటలకే( "రైళ్లు ప్లాట్ ఫారం పై రాకపోకల్లాగా") ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై ప్రత్యక్షమౌతున్నారు. ఉద్యోగులు,పిల్లను స్కూలుకు తీసుకెళ్లే తల్లిదండ్రులు లను ట్రాఫిక్ పోలీసులు నిలువరిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు, హెల్మెట్ లేకుంటే జరిమానా చెల్లింపు అన్నీ పూర్తి కావడానికి మొరాయిస్తున్న సర్వర్లు సమస్యలు వాహనాలు చోదకులు ఎదుర్కొంటున్నారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన కొందరు వాహన చోదకులు వెళుతూ వెళుతూ ట్రాఫిక్ పోలీసులను శాపనార్థాలతో పాటుగా తిట్టుకుంటూ వెళుతున్నారు. అయ్యా పోలీసు ఉన్నతాధికారులూ.. బడులు, గుడులు, ఉద్యోగుల సమయాల్లో తనిఖీ ఆపాలని వాహనాలు చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు. అప్పుడు హెల్మెట్ లేకుంటే తిరిగి ఇంటికి వచ్చే దారిలోనైన అలాంటి వారు మీ నుండి తప్పుకోలేరు కదా ...ముందుగా జరిమానా రుసుం త్వరితగతిన చెల్లింపు చేయాలన్నా సర్వర్లు సామర్థ్యం పెంచండి. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం చిట్టినగర్ కూడలిలో భవానీపురం సెక్టార్ ట్రాఫిక్ సి ఐ ఎమ్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, సీ బుక్ తదితర అంశంపై వాహనాలు చోదకులను నిలువరించారు. తనిఖీ చేసి హెల్మెట్ లేని వారికి జరిమానా విధించారు. అలాగే హెల్మెట్ లేకుంటే జరిగే అనర్థాలు, రోడ్డు ప్రమాదంలో జరిగే ప్రాణనష్టం తదితర అంశాలపై వాహనాలు చోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి ఐ సురేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వి వాసు, కానిస్టేబుల్ బి రామాంజనేయులు, హెూమ్ గార్డు ఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెఫ్ ప్రెన్యూర్ చాలెంజ్లో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లోకళాశాలలోని వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు, మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం శుక్రవారం "చెఫ్ ప్రెన్యూర్‌చాలెంజ్' పేరిట ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు మరియు విభిన్న విభాగాల అధ్యాపకులకు వంటల పోటీని నిర్వహించింది.డాక్టర్ చిట్టా అమర సుధీర్ (సెక్రటరీ %డ% కరస్పాండెంట్), ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సరవణ కుమార్,హెచ్ఐడి డాక్టర్ ఎస్. మణికంఠ, ఈవెంట్ కన్వీనర్ ఎస్. ప్రవీణ్, ఇతర అధ్యాపకులు పాల్గొని, ఉదయం స్టాళ్లను రిబన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ పోటీ విద్యార్థుల్లో సృజనాత్మకత, నిర్ణయశక్తిని పెంపొందించేందుకు, వారి దాచిన ప్రతిభను వెలికితీయడానికి,కొత్త ఆసక్తులను కనుగొనడానికి ఒక వేదికగా నిలిచింది. 76 మంది విద్యార్థులు ఈ ఉల్లాసభరితమైన విజ్ఞానపూరితపోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీ ద్వారా వారు వంటకాల తయారీ, రుచికరమైన భోజనపు ప్రదర్శన, మార్కెటింగ్ నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం పొందారు.12 జట్లు పోటీలో పాల్గొన్నాయి, వీరిలో 10 టీములు ఎంబీఏ విభాగం నుంచి, 2 టీములు ఎంసీఏ విభాగంనుంచి పాల్గొన్నారు. పోటీ ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై, రెండు గంటలపాటు వంట కోసం, 15 నిమిషాలుప్రదర్శన కోసం కేటాయించారు. జడ్జిగా శ్రీమతి చిట్టా విజయశ్రీ వ్యవహరించారు, పోటీదారుల ప్రతిభను అంచనావేయడం చాలా కష్టతరమైనదిగా మారింది. జడ్జింగ్ అంశాలు: వంటకం, రుచి, ప్రదర్శన, శుభ్రత, మార్కెటింగ్ఈ పోటీలలో బిర్యానీ, ఫ్రైడ్ రైస్, మంచూరియా, నూడుల్స్, భేల్పూరి, చాట్, శాండ్విచ్లు, మిల్క్‌షేక్స్, ఫలహారంవంటి అనేక రుచికరమైన వంటకాలను పోటీదారులు ప్రదర్శించారు. పోటీ ముగింపు వద్ద, అందరూ సమానమైనప్రతిభను ప్రదర్శించడంతో, మొత్తం విజేతల విభాగంలో మరియు వ్యక్తిగత విభాగాల్లో టై వచ్చి గెలుపు నిర్ణయించడంకష్టమైంది. అంతిమంగా, పోటీలలో పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు, గెలుపొందినవారికి క్యాష్ ప్రైజ్లు ప్రదానం చేయడంజరిగింది. ఈ పోటీ విద్యార్థులకు కేవలం వంటకాల్లోనే కాకుండా, నిర్వహణా నైపుణ్యాలు, సమయపాలన, సృజనాత్మకత వంటి నైపుణ్యాలను పెంపొందించడానికి మేలైన వేదికగా నిలిచింది.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి ఆనం

**కలువాయి ఫిబ్రవరి 21 (వార్తాప్రభ)**నెల్లూరు జిల్లా కలువాయి మండలం దాచూరు గ్రామం నందు అమరా శ్రీరాముల శ్రేష్టి ధర్మపత్ని స్వర్గీయ శ్రీమతి అమరా వసుంధరమ్మ జ్ఞాపకార్థంగా నూతనంగా నిర్మింపజేసినటువంటి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఏసీ కళ్యాణ మండపమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరియు వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ కళ్యాణ మండపంలో మొదటిగా శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను బాధితులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డి సి సి బి బ్యాంక్ మాజీ చైర్మన్ మెట్టుకూరి ధనుంజయ రెడ్డి,సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ వేలూరి కేశవ చౌదరి, దాచూరు గ్రామ సర్పంచ్ రాజుల అనురాధ శ్రీనివాసులు రెడ్డి,కలువాయి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు



పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పీకర్ ఓం బిర్లాను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పార్లమెంట్ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లాకు పుష్పగుచ్ఛం అందించటంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు.

## విజయవాడలో కేంద్రమంత్రి హర్ దీప్ సింగ్ పూరికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర పెట్రోలియం సహజవాయువు శాఖామంత్రి హర్ దీప్ సింగ్ పూరికి మాజీ కేంద్ర మంత్రివర్యులు విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) గన్నవరం విమానాశ్రయంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. కేంద్ర బడ్జెట్ 2025-26 పై పాత్రికేయుల సమావేశం నోవాటెల్ హెూటల్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ విచ్చేసిన హర్ దీప్ సింగ్ పూరికి ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఏపీ బిజెపి మీడియా ఇంచార్జ్ పాతూరి నాగభూషణం, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఘన స్వాగతం పలికారు.

## హెల్మెట్ వాడకంతో ప్రమాదాల నియంత్రణ సులభతరం - సీఐ భీమా నాయక్



**కనిగిరి ఫిబ్రవరి 21 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం భీమానాయక్ హెల్మెట్ ధరించి ప్రయాణించడం ద్వారానే వాహనదారుల ప్రాణాలు భద్రంగా ఉంటాయని అన్నారు. గురువారం హెల్మెట్ లేకుండా మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ (44) వెళున్న మోటార్ బైకు ను నుచ్చు పొద గ్రామం వద్ద ఫార్చునర్ వాహనం ఢీ కొనడంతో వేముల శ్రీనివాస్ మృతి చెందాడు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ హెల్మెట్ ధరించక పోవడం వల్లనే మరణం సంభవించిందని పోలీసులు ఎన్నిసార్లు చెబుతున్న వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు కుటుంబం పరిస్థితి ఆగమ్య గోచరమవుతుందని, వాహనదారులు ఇప్పటికైనా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సీఐ భీమా నాయక్ పేర్కొన్నారు.

## బెజవాడ కుర్రోడు 10 కిలోమీటర్లు అవలీలగా ఈదేశాడు

**గోవాలో ఈతల పోటీల్లో ప్రథమ స్థానం కైవసం**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎండురో స్పోర్ట్స్ వారు కండక్ట్ చేసిన గోవా స్విమతోన్ 2025 ఛాంపియన్షిప్ లో శుక్రవారం జరిగిన 10 కిలోమీటర్ల మెయిల్ పోటీ లో బెజవాడకి చెందిన కలవకొల్లు కింగ్ జార్జ్ (19) ప్రథమ స్థానం లో నిలిచారు.ఇటీవల 38 వ, నేషనల్ గేమ్స్ ఉత్తరకాండ్ కి కూడా వాలి వచ్చారు అక్కడ నాలుగో స్థానంలో లో నిలిచారు.త్వరలో యూరోప్ నుంచి ఆఫ్రికా కి కూడా స్విమ్ చేయబోతున్నారని కింగ్ జార్జి తండ్రి కృష్ణ తెలిపారు. కాగా కృష్ణ విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ లో 49 వ,డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఇదిలావుండగా తమ సహచరుని కుమారుడు ఇలా ఈతల పోటీల్లో సత్తా చాటడం పట్ల నగరంలో పలువురు శానిటరీ ఇన్స్పెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విజేత కింగ్ జార్జి కి శుభాకాంక్షలు తెలిపారు.

# మసకబారుతున్న పోలీసుల పనితీరు

## ఫేక్ కరెన్సీ కేసులో ఎ1 ముద్దాయికు బిగ్ రిలీఫ్

**మచిలిపట్నం ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇప్పటివరకు అరెస్టు చేయని పోలీసులు....... తప్పించుకొని తిరుగుతున్నాడు అంటూ కట్టు కథలు భారత ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్న సమస్యలలో నకిలీ నోట్ల చలామణి ముఖ్యమైనది. నకిలీ నోట్ల చలామనీ విషయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 2016లో నోట్లను రద్దు చేసి నూతన నోట్లను ప్రవేశపెట్టారు. నూతన నోట్లను సైతం నకిలీ గా నోట్లు మార్పిడి చేస్తూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. ఇటీవల కృష్ణాజిల్లా ప్రధాన నగరమైన మచిలీపట్నంలో నకిలీ నోట్ల ముఠ ఒకటి వెలుగులోకి వచ్చింది. మచిలీపట్నం బస్టాండ్ సెంటర్లో గల వైన్ షాపులో నకిలీ నోట్లు మార్పిడి చేస్తూ పోలీసులకు చిక్కారు. వారిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. డిసెంబర్ 26న కేసు నమోదు చేసి ముగ్గురు ముద్దాయిలను రిమాండ్ కి పంపించారు. రిమాండ్ కి వెళ్లిన ముద్దాయిలు నిరుపేదలు కావడమే వారి శాపమా ? ముఠా నాయకుడు మాత్రం ఇప్పటికీ బయట ఉండటం కోసం మెరుపు. డబ్బు ఉంటే ఎంతటి కేసు నుండైనా తప్పించుకోవచ్చా? సూత్రధారులు, పాత్రధారుడైన ప్రధాన ముద్దాయి మాత్రం ఇప్పటికి పోలీసులకు చిక్కలేదంటూ, అతని కోసం వెతుకుతున్నామంటూ కట్టు కథలు అల్లుతున్నారా?చట్టం ముందు అందరూ సమానమే, చట్టానికి ఎవరు అతీతులు కారు అని చెప్పే పోలీసులు కృష్ణాజిల్లాలో సంచలనం సృష్టించిన ఫేక్ కరెన్సీ కేసులో దాదాపు 90 రోజుల నుండి ప్రధా ముద్దాయిని అరెస్టు చేయకపోవడం అంతర్యం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదు. నకిలీ నోట్లను తయారు చేస్తూ వాటిని చలామణి చేస్తున్న







ముఠా నాయకుడు ముందస్తు బెయిల్ కి అప్లై చేసుకోవడం, బెయిల్ వచ్చేలోగా అతను తీర్థయాత్రలకు వెళ్లి రావటం ఇదంతా చూస్తుంటే ఈ కేసులో ప్రధాన నిందితుడికి వెసులుబాటు కల్పిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రధాన ముద్దాయి ఐన రాముకి ఇంతటి వెసులుబాటు కల్పించడం విచారణ పేరుతో పోలీసులు అరెస్టు చేయకపోవడం పై కృష్ణాజిల్లా పోలీసులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇటీవల కృష్ణా జిల్లా పోలీసులు అనేక కేసులలో నిందితులను అరెస్ట్ చేసి, విచారణ కోసం మళ్లీ కస్టడీకి తీసుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ నకిలీ నోట్ల మార్పిడి విషయంలో ఎ1 నిందితుడను రిమాండ్ కి తరలించి విచారణ కోసం న్యాయమూర్తిని కస్టడీ కోరవచ్చు కదా అని అంటున్నారు న్యాయ నిపుణులు. అనేక క్లిష్టమైన కేసులను 24 గంటల్లోపు చేదించిన ఘనత కృష్ణాజిల్లా పోలీసులకు ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్న నకిలీ నోట్ల కేసులో ఎ1 ముద్దాయిని అరెస్టు చేయకపోవడం పై ఇప్పటికే అరెస్టు అయిన ముద్దాయిల కుటుంబ సభ్యులు పోలీసులను విమర్శనాత్మకంగా ప్రశ్నిస్తున్నారు. నేరం చేసి తప్పించుకునే నిందితులను సప్త సముద్రాల వెనుక ఉన్నా సరే తీసుకువచ్చి శిక్షించే కృష్ణ జిల్లా పోలీసులు, నకిలీ నోట్ల మార్పిడి కేసులో %ూ% వన్ ముద్దాయి ను అరెస్ట్ చేయడం లేదు దీనితో ప్రజలు పోలీసులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ కేసులో విచారణ నిమిత్తం కలకత్తాకు వెళ్లి మరి ఓ వ్యక్తిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు కృష్ణా జిల్లా పోలీసులు. అంతటి క్లిష్టమైన వ్యక్తులనే న్యాయస్థానం ముందు ఉంచిన కృష్ణా జిల్లా పోలీసులకు మచిలీపట్నం కు చెందిన వ్యక్తిని అరెస్టు చేయటంపై స్తబ్దత ఏర్పడింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నకిలీ నోట్ల మార్పిడి కేసులోఎ1 నిందితుడుగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించాలని, చట్టం ముందు అందరూ సమానమే, చట్టం ఎవరికి చుట్టం కాదు అని నిరూపించాల్సిన మహత్తరమైన బాధ్యత కృష్ణాజిల్లా పోలీసులపై ఉందని ప్రజలు భావిస్తున్నారు.

## దాచూరులో ఏసీ కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో మంత్రి ఆనం





**కలువాయి ఫిబ్రవరి 21 (వార్తాప్రభ)** మండలంలోని దాచూరు గ్రామంలో అమరా శ్రీరాములు శ్రేష్ఠి సతీమణి స్వర్గీయ అమరా వసుంధరమ్మ జ్ఞాపకార్థంగా సొంత నిధులతో నిర్మించిన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపాన్ని శుక్రవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం జరిగినది.ఈ కార్యక్రమంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి మరియు ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణకి అక్కడి గ్రామస్తులు స్థానిక ప్రజా ప్రతినిధులు వారికి అపూర్వ స్వాగతం పలికారు.

## పలువురికి వెంకట్రామ్ పరామర్శ



**కోడూరు, ఫిబ్రవరి 21 (వార్తా ప్రభ) :**అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ శుక్రవారం సాయంత్రం కోడూరు మండలంలో పలువురిని పరామర్శించారు. మండల పరిధిలోని ఉల్లిపాలెంలో కోడూరు శ్రీ అయ్యప్ప స్వామి క్షేత్రం ధర్మకర్త బడే భావన్నారాయణ సోదరుడు బడే శ్రీమన్నారాయణ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.విశ్వనాధపల్లి గ్రామంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు తోట సోమశేఖర్ తండ్రి వెంకటేశ్వరరావు మృతి చెందగా, సాంబశివరావు, సోమశేఖరులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉల్లిపాలెంలో బడే రమేష్ మాతృమూర్తి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కోడూరులో జనసేన పార్టీ నాయకులు పూతబోయిన కరుణ కుమార్ మేనత్త అప్పికట్ల నాంచారమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కూటమి నాయకులు ఉన్నారు.

## బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం సర్టిఫికెట్ వెరిఫికేషన్





**చేజర్ల ఫిబ్రవరి 21 (వార్తాప్రభ)** మండలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కోసం శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యన్.విజయలలిత గ్రామ పంచాయతీల వారీగా వచ్చిన దరఖాస్తులను అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించారు. మండలానికి మొత్తం 44 సబ్సిడీ రుణాలు మంజూరు చేయగా 236 మంది దరఖాస్తు చేసుకున్నారు.అర్హత గల అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియలో బ్యాంకుల అధికారులు సంబంధిత శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించారు.బ్యాంకుల ప్రతినిధులు రుణదారుల అర్హతలు అవసరాలను పరిశీలించి తుది జాబితాను సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు బ్యాంకు అధికారులు బీసీ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. ఎంపీడీవో విజయలలిత మాట్లాడుతూ ఎంపికైన వారికి త్వరలోనే రుణాలను అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వార్ వన్ సైడ్ కాదు



**విస్సన్నపేట ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుంటూరు కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల ఉమ్మడి పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి నాలుగు లక్షల వరకు కూలింగ్ ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లలో ట్రేడ్ యూనియన్ల కుటుంబాలు ఉపాధ్యాయ సంఘాలు తదితరులలో ఎక్కువ ఓటింగ్ కే ఎస్ లక్ష్మణరావు వైపు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. వీరితో పాటు వైసీపీ పార్టీ ఓటు బ్యాంకు కూడా లక్ష్మణరావుకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కూటమి పార్టీలో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా కోరుతూ తెలుగు తమ్ముళ్లు గ్రామాలలో ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటును జల్లెడ పట్టిమరి కరపత్రాలు అందిస్తూ ప్రచారం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఓటర్లను పోలింగ్ బూత్ ల వరకు తీసుకువచ్చేందుకు గతంలో పోల్ మేనేజ్మెంట్ పట్ల అవగాహన కలిగిన గ్రామ పెద్దల సహాయ సహకారాలు ఎంతో అవసరం ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రచారంలో గత ఎన్నికలలో పనిచేసిన పలు రాజకీయ పార్టీల గ్రామ పెద్దలు తెరపైన తెర వెనుక కూడా వారి ఊసు వినికిడి కూడా లేకపోవడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. ప్రతి గ్రాడ్యుయేట్ వారి బంగారు భవిష్యత్తు కొరకు మొదటి ప్రాధాన్యత ఓటుతో ఎన్నుకునే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్రెడీ డిసైడ్ అయిపోయినట్లు కనబడుతోంది. సోషల్ మీడియాలో వాట్సప్ ఫేస్బుక్ టెలిగ్రామ్ తదితర మాధ్యమాల గ్రూపులలో ప్రచారం ఫోటోలు కరపత్రాలు దర్శనం ఇవ్వటం జరుగుతున్నాయి.

## ఆలపాటి రాజాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### పశ్చిమ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి చరిత్ర సృష్టించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) పిలుపునిచ్చారు.ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ వన్ టౌన్ లోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొని మాట్లాడుతూ సేవా గుణం, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి ఆలపాటి అని అన్నారు. ఆయనను శాసన మండలికి పంపిస్తే ఉపాధ్యాయుల, ఉద్యోగ సంఘాలు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించినట్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆలపాటికి మద్దతుగా నిలిచి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి పశ్చిమలోని మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తనను శాసన మండలికి పంపిస్తే ఉపాధ్యాయుల పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తానన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తన గెలుపుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కూటమి నేతలు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎమ్ ఎస్ బెగ్, పైలా సోమి నాయుడు, కే బి ఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణ రావు, సెక్రటరీ శ్రీనివాస్, పొట్టి శ్రీరాములు కళాశాల ప్రిన్సిపల్ శరవణ కుమార్, సెక్రటరీ అమర్ సుధీర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి సుబ్బారాయుడు అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నా దెబ్బతో బ్రిక్స్ మాటే వినిపించడం లేదు - ట్రంప్

బ్రిక్స్ కూటమి పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేసే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా అదే తరహాలో మాట్లాడారు. సుంకాలు విధిస్తామనగానే 'బ్రిక్స్' చెలా చెదురైందని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. "డాలర్కు ప్రత్యామ్నాయ కరెన్సీని తీసుకొస్తే బ్రిక్స్పై 150 శాతం సుంకాలు విధిస్తానని నేను చెప్పగానే అందులోని దేశాలు పరస్పరం దూరం జరిగాయి. తర్వాత ఆ కూటమి మాటే వినిపించడం లేదు" అని విమర్శించారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యూఏఈ.. ఈ గ్రూప్లో సభ్య దేశాలు. యూఎస్ డాలర్ను పక్కనపెడితే ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇప్పటికే ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. డాలర్కు బదులుగా బ్రిక్స్ దేశాలు మరో కరెన్సీని సృష్టించలేవన్నారు. ఒకవేళ వారు డాలర్ను వదులుకుంటే అద్భుతమైన యూఎస్ ఎకానమీలో అమ్మకాలకు గుడ్బై చెప్పి.. ఆయా దేశాలు ప్రయోజనం పొందడానికి మరో దేశాన్ని ఎన్నుకోక తప్పదని ట్రంప్ పేర్కొ న్నారు. శక్తిమంతమైన అమెరికా డాలర్కు బదులుగా బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందిస్తే ఆయా దేశాల దిగుమతులపై 100 శాతం సుంకం విధిస్తామని, అమెరికాతో వాణిజ్యాన్ని వదులు కోవాల్సి ఉంటుందని గతంలో హెచ్చరించారు.గత అక్టోబరులో రష్యాలోని కజాన్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలోనే బ్రిక్స్ దేశాలు ఉమ్మడిగా కరెన్సీ రూపొందించడంపై దృష్టిపెట్టాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పిలుపునిచ్చారు. పెట్టుబడుల ప్రాజెక్టులకు ఆర్థిక వనరులు సమకూర్చడానికి ఆయా దేశాలు డిజిటల్ కరెన్సీని వాడుకోవాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం కూటమిలోని దేశాలు డిజిటల్ కరెన్సీ వాడుకునేందుకు భారత్తో కలిసి రష్యా పని చేస్తోందన్నారు. సభ్య దేశాలు కొత్త ఆర్థిక సాధనాలను వినియోగించుకోవాలని పుతిన్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నా మన్నారు. కాగా అట్లాంటిక్ కౌన్సిల్కు చెందిన జియో ఎకనామిక్స్ సెంటర్ గత సంవత్సరం చేసిన అధ్యయనంలో బ్రిక్స్ దేశాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా డాలర్పై ప్రపంచ దేశాలు ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించలేవని వెల్లడించింది.

## పీఎం సూర్యఘర్ మండల లక్ష్యాలపై దృష్టిపెట్టండి

**- సౌర ఫలకాల ఏర్పాటును వేగవంతం చేయండి - ఎప్పటికప్పుడు అమలు పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**విజయవాడ, ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద రిజిస్ట్రేషన్లతో పాటు సౌర ఫలకాల ఏర్పాటు (ఇన్స్టలేషన్)పై ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాలపై అధికారులు దృష్టిసారించాలని, పథకం అమలు పురోగతిపై ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పీఎం సూర్యఘర్ పథకం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన రిజిస్ట్రేషన్లతో పాటు ఇన్స్టలేషన్స్పైనా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు కరెంటు బిల్లుల భారాన్ని తప్పించేందుకు, పర్యావరణ పరిరక్షణకు, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగానికి వీలుకల్పించే ఈ పథకాన్ని ఇంటింటికీ చేర్చేందుకు కృషిచేయాలని, జిల్లాలోని ఏడు లక్షల విద్యుత్ సర్వీసుల్లో కనీసం రెండు లక్షల ఇళ్లకు సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్న నేపథ్యంలో విద్యుత్, గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు, బ్యాంకర్లు, వెండర్లు.. ఇలా వివిధ భాగస్వామ్య పక్షాలు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే 75 వేల రిజిస్ట్రేషన్లు వచ్చినందున ఇందుకు అనుగుణంగా త్వరితగతిన సౌర ఫలకాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, బ్యాంకులు రుణ మంజూరును వేగవంతం చేయాలని పేర్కొన్నారు. వెండర్లకు బ్యాంకర్లకు మధ్య పటిష్ట సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. జిల్లాలో ఆదర్శ సౌర గ్రామాలుగా గుర్తించిన బూదవాడ (జగ్గయ్యపేట), వెల్వడం (మైలవరం), పరిటాల (కంచికచర్ల), కంభంపాడు (ఎ.కొండూరు), షేర్ మహమ్మద్ పేట (జగ్గయ్యపేట) గ్రామాల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు లక్ష్యాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, త్వరితగతిన 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏఈలను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, సూర్యఘర్ నోడల్ అధికారి ఎం.భాస్కర్, ఏపీ సీపీడీపీఎల్ ఈఈ, డీఈ, ఏఈలతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, వెండర్లు హాజరయ్యారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

**కూడేరు ఫిబ్రవరి 21 (వార్తా ప్రభ)** మండలంలో ప్రసిద్ధిగాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ హుండీని శుక్రవారం ఆలయ అధికారులు గ్రామ పెద్దల సమక్షంలో లెక్కించారు. 9 నెలల్లో భక్తులు సమర్పించిన ముడుపులు కానుకలను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వన్నూరు స్వామి, గ్రామ పెద్దల, పరివేక్షణలో లెక్కించారు. 4,79,664-00 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రమేష్ బాబు తెలిపారు.



## కలెక్టర్, అధికారులతో కలసిన ఎమ్మెల్యేలు అమిలి నేని, కాలువ

**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్డీఓ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని, పలు శాఖల అధికారులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, కాలువ శ్రీనివాసులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. బీటీపీ కాలువ కోసం ఇంకా సేకరించాల్సిన భూమి, ఆగిన పనులు తిరిగి ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, భూములు ఇచ్చిన రైతులకు అందాల్సిన పరిహారం కూడా వీలైనంత త్వరగా ఇచ్చేలా చూడాలని కలెక్టర్ ను కోరారు.

## మాతృ భాషనైనా తెలుగును రక్షించుకోవడం అందరి బాధ్యత

**వేంపల్లె, కడప :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు భాష వారసత్వ ఆస్తి లాంటిదని కాబట్టి మాతృ భాషనైనా తెలుగును రక్షించుకోవడం అందరిపై బాధ్యత ఉందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో అంతర్జాతీయ మాతఅ బాషా దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అలాగే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు పండితులు ధర్మారెడ్డి, కృష్ణవేణి, పద్మజ, జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల తెలుగు పండిట్ వెంకట రమణ, ట్రిపుల్ ఐటీ తెలుగు లెక్చరర్ బ్రహ్మనందయ్యలను శాలువాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ శ్వాస, భాష రెండు ఒకటే అన్నారు. శ్వాస ఆగితే మనిషి చస్తాడని అలాగే భాష ఆగితే జాతి చస్తుందని చెప్పారు. మనుషుల మధ్య అనుబంధాలను పెంచడం లో మాతృ భాష ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. మాతృ భాష తల్లి పాలతో సమానం కాగా ఇతర భాషలు పోత పాలతో సమానం అన్నారు. మాతృ భాష బెంగాలీ కోసం ఒక దేశమే ఆవిర్భవించిందని చెప్పారు. అదే బంగ్లాదేశ్ తమ మాతృ భాష అయినైనా బెంగాలీ భాషను అధికార భాషగా ప్రకటించమని తూర్పు పాకిస్తాన్ కు చెందిన ప్రజలు, విద్యార్థులు, అధ్యాపకులు 1952 ఫిబ్రవరి 21న కోరగా నాటి పాకిస్థాన్ ప్రభుత్వం కాల్పులు జరిపిందని చెప్పారు. ఈ కాల్పుల్లో అనేక మంది చనిపోయారని చివరకు పాకిస్తాన్ నుండి తూర్పు పాకిస్థాన్, పాకిస్థాన్ విడిపోయి బంగ్లా దేశ్ గా అవతరించిందని చెప్పారు. దీనికి గుర్తుగా ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతఅ భాషా దినంగా ఐక్యరాజ్య సమితికి చెందిన యునెస్కో ప్రకటించిందని తులసి రెడ్డి వివరించారు. మహాత్ముడు, రవీంద్రుడు, అబ్దుల్ కలాం, అంబేద్కర్ లాంటి పెద్దలందరూ ప్రాథమిక విద్యను మాతృ భాషలోనే బోధించాలని చెప్పారని తెలిపారు. విద్యా హక్కు చట్టం, నూతన జాతీయ విద్యావిధానం, భారత రాజ్యాంగంలో 350 ఎ అధికరణం కూడా అలాగే చెప్పినట్లు తెలిపారు. మాతఅ భాషలో ఒక విద్యార్థి గంటలో నేర్చుకుంటే పరాయి భాషలో 4 గంటలు పడుతుంది అని మనో విశ్లేషకులు చెపుతున్నట్లు ఆయన చెప్పారు. తెలుగు భాష ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో 7వది అన్నారు. ప్రభుత్వాలు తెలుగు పట్ల చులకన భావం ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జీవో జారీ చేయడం ఒక చారిత్రిక తప్పిదమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధన కార్యదర్శి సంగమేశ్వర రెడ్డి, తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, మస్తాన్ వలి, కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, చెన్నకేశవ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రీనాథ్, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

# చాలా అందంగా ఉన్నావు.. రష్మికపై ఆలియా కామెంట్




బాలీవుడ్‌కి 'ఛావా' రూపంలో మరో భారీ విజయం దక్కింది. ఈ ఏడాదిలో ఒక్క విజయం కూడా దక్కలేదు అనుకుంటున్న సమయంలో విక్కీ కౌశల్, రష్మిక మందన్న నటించిన 'ఛావా' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకునే దిశగా దూసుకు పోతుంది. వారం కూడా తిరగకుండానే ఛావా సినిమా రూ.200 కోట్లకు మించి వసూళ్లు రాబట్టిన విషయం తెల్సిందే. విక్కీ కౌశల్ నటనకు జాతీయ అవార్డు ఖాయం అంటూ ఎంతో మంది రివ్యూవర్స్ ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో యేసుబాయి పాత్రలో నటించిన రష్మిక మందన్న సైతం అద్భుతమైన నటనతో మెప్పించింది అంటూ సినీ ప్రేమికులు, విశ్లేషకులు అంటున్నారు. ఛావా సినిమాను ఎంతో మంది బాలీవుడ్ సినీ ప్రముఖులు ప్రశంసిస్తూ సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయంను చెబుతున్నారు. తాజాగా స్టార్ హీరోయిన్ ఆలియా భట్ సైతం ఛావా సినిమాపై తన అభిప్రాయంను వ్యక్తం చేశారు. ఔరంగజేబ్ పాత్రలో నటించిన అక్షయ్ ఖన్నా అద్భుతంగా నటించారని ఆలియా భట్ ప్రశంసించింది. అక్షయ్ ఖన్నాను తన అభిమాన నటుడిగా ఆలియా భట్ పేర్కొంది. అంతే కాకుండా హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్నపైనా ఆలియా భట్ ప్రశంసలు కురిపించింది. చాలా అందంగా ఉన్నావు, నీ కళ్లు అంటూ ఆలియా చేసిన ప్రశంసలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్‌కి ఆలియా భట్ కంగ్రాట్స్ చెప్పింది. అద్భుతమైన సినిమాను రూపొందించిన మీకు ముందు ముందు మరిన్ని విజయాలు దక్కుతాయనే నమ్మకంను వ్యక్తం చేసింది. ఆలియా భట్ ఛావా సినిమా గురించి చేసిన పోస్ట్ నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సాధారణంగా ఆలియా భట్ ఇతర సినిమాల గురించి చాలా అరుదుగా మాత్రమే స్పందిస్తూ ఉంటుంది. ఛావా సినిమా తన మనసుకు నచ్చడం వల్లే ప్రత్యేకంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా స్పందించింది అంటూ ఆమె అభిమానులు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హిందువులు మాత్రమే కాకుండా ప్రతి ఒక్క ఇండియన్ చూసే విధంగా ఛావా సినిమా ఉందంటూ సోషల్ మీడియా ద్వారా పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాకు మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, గోవా రాష్ట్రాల ప్రభుత్వాలు పన్ను మినహాయింపు ఇచ్చాయి. ముందు ముందు మరిన్ని రాష్ట్రాలు సైతం ఈ సినిమాకు పన్ను మినహాయింపు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. రష్మిక మందన్న పుష్ప 2 తర్వాత మరో భారీ విజయాన్ని ఛావా సినిమాతో తన ఖాతాలో వేసుకుంది. సౌత్ ఇండియన్ భాషల్లో ఈ సినిమాను విడుదల చేసి ఉంటే బాగుండేది అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్ నీల్ మొదలైపోయింది!




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు గతేడాదే పూర్తయ్యాయి. అప్పట్నుంచి ఈ సినిమా ఎప్పుడెప్పుడు సెట్స్ పైకి వెళ్తుందా అని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. మొత్తానికి వారి ఎదురుచూపులకు ఇవాళ తెర పడింది. ఎన్టీఆర్ నీల్ పేరుతో రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అటు ఎన్టీఆర్, ఇటు ప్రశాంత్ నీల్ ఇద్దరూ మాస్ సినిమాలకు పెట్టింది పేరు కావడంతో ఈ సినిమా కోసం ఎదురుచూపులు ఎక్కువయ్యాయి. ఎన్టీఆర్ నీల్ సినిమాకు సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ ఇవాళ రామోజీ ఫిల్మ్ సిటీలో మొదలైంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఇండియన్ సినిమా చరిత్రలో నిలవడానికి రంగం సిద్ధమైందని ఓ ఫోటోను పోస్ట్ చేయగా దాన్ని కోట్ చేస్తూ ఎన్టీఆర్ ఇట్ బిగిన్స్.. అంటూ ట్వీట్ చేశాడు. అయితే షూటింగ్ మొదటిరోజే నీల్ అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఏకంగా 3 వేల మంది జూనియర్ ఆర్టిస్టులతో ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్ తో ఈ సినిమా షూటింగ్ ను మొదలుపెట్టాడు నీల్. మొదటి షెడ్యూల్ పది రోజుల పాటూ జరగనుందని తెలుస్తోంది. నెక్స్ట్ షెడ్యూల్ నుంచి ఎన్టీఆర్ కూడా షూటింగ్ లో పాల్గొనబోతున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది.

# బ్యాడ్ గర్ల్ టీజర్.. సనం శెట్టి ఫుల్ ఫైర్!



కోలీవుడ్, బాలీవుడ్ దర్శకులు వెట్రిమారన్, అనురాగ్ కశ్యప్ సంయుక్త నిర్మాణంలో బ్యాడ్ గర్ల్ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. వర్ష భరత్ తెరకెక్కిస్తున్న ఆ సినిమాలో అంజలి శివరామన్ లీడ్ రోల్ లో నటిస్తోంది. రీసెంట్ గా మేకర్స్.. రిపబ్లిక్ డే సందర్భంగా బ్యాడ్ గర్ల్ మూవీ టీజర్ ను రిలీజ్ చేశారు. రియల్ లైఫ్ రిఫ్లెక్ట్ చేసే కథతో రూపొందుతున్నట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. స్కూల్ చదువుతున్నప్పటి నుంచే తనకు ఓ బాయ్ ఫ్రెండ్ ఉండాలని కోరుకునే ఓ బ్రాహ్మణ అమ్మాయి జీవితంలో జరిగిన పరిణామాలతో సినిమా ఉండనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. దీంతో టీజర్.. ఇండస్ట్రీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు సెలబ్రిటీలు మద్దతు తెలపగా.. మరికొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. విమర్శలు కూడా గుప్పించారు. తాజాగా బిగ్ బాస్ సీజన్ 4 తమిళ ఫేమ్ సనం శెట్టి రెస్పాండ్ అయింది. బ్యాడ్ గర్ల్ టీజర్ బోల్డ్ ఎగ్జాంపుల్ కాదని.. బ్యాడ్ ఎగ్జాంపుల్ అని తెలిపిన ఆమె.. మైనర్లను తప్పుగా ప్రభావితం చేసే అవకాశం ఉందని ఆరోపించింది. "బ్యాడ్ గర్ల్ మూవీ టీజర్ టీనేజీ అమ్మాయిలను చెడగొట్టేలా అనిపిస్తోంది. బాధ్యతాయుతమైన చిత్ర నిర్మాతలు నిధులు సమకూర్చి ఇలాంటి సినిమాలు తీయడం బాధాకరం. స్వేచ్ఛ, లింగ సమానత్వం అనే అంశాలను మేకర్స్ చాలా తప్పుగా చూపించారు. సిగరెట్ తాగడం, మందు తాగడం సమానత్వం కాదు" అని తెలిపింది. ఇప్పుడు సనం శెట్టి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. అనేక మంది నెటిజన్లు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. మరికొందరు మాత్రం.. వార్తల్లో నిలిచేందుకు ఆమె అలాంటి కామెంట్స్ చేసిందని చెబుతున్నారు. ఆమెపై ట్రోల్స్ కూడా చేస్తున్నారు. ఏదేమైనా టీజర్ రిలీజ్ తర్వాత.. బ్యాడ్ గర్ల్ మూవీ చుట్టూ వివాదాలు నెలకొన్నాయనే చెప్పాలి. దీంతో మేకర్స్.. సినిమా థియేట్రికల్ రిలీజ్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. 2025లో ప్రేక్షకుల ముందుకు మూవీ వస్తుందని టాక్ వినిపించినా.. మేకర్స్ మాత్రం సైలెంట్ గా ఉన్నారు.

# యువత మహోన్నత తెలుగుజాతి ఖ్యాతి నిలపాలి

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.**
**-ఘనంగా వివేకానంద, విజయ కళాశాలల 33వ వార్షికోత్సవ వేడుకలు.**



**చల్లపల్లి: అవనిగడ్డ: ఫిబ్రవరి 21(వార్తాప్రభ ప్రతినిధి)**సమాజానికి దిక్సూచి భాష అని నిందించిన వివేకానందుని స్ఫూర్తితో యువత అస్తిత్వం, వ్యక్తిత్వం కాపాడుకుంటూ మహోన్నత తెలుగుజాతి ఖ్యాతి నిలపాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం చల్లపల్లిలోని వివేకానంద డిగ్రీ కళాశాల, విజయ జూనియర్ కళాశాలల 33వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లిలో చదువుకున్న డాక్టర్ కాకర్ల సుబ్బారావు వైద్య శాస్త్రంలో ప్రపంచ గుర్తింపు పొందగా, వేమూరి వెంకట రామనాథం ప్రపంచ ప్రసిద్ధ ఆర్థికవేత్తగా ఖ్యాతి పొందారన్నారు. నేటి యువత వివేకానందుని సాహిత్యం చదివి వ్యక్తిత్వం పెంచుకోవాలన్నారు. యుక్త వయసులో మంచి స్నేహాలతో ఉత్తమ



వ్యక్తిత్వ నిర్మాణంతో ఉన్నతంగా ఎదగాలన్నారు. జ్ఞాన సముపార్జన ధ్యేయంగా విద్యాభ్యాసం సాగాలన్నారు. యువత ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతిని సద్వినియోగం చేసుకుంటూ జ్ఞానం పెంచుకొని పురోగమించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఎదురయ్యే ఇబ్బందులను స్వంత ఇంటెలిజెన్స్ తో ఎదుర్కోవాలని సూచించారు. ప్రపంచ మాతృభాష దినోత్సవ ప్రాముఖ్యతను మండలి బుద్ధప్రసాద్ వివరిస్తూ మాతృభాష కోసం బెంగాల్లో ఎంతోమంది పోరాడి అసువులు బాసిన ఫిబ్రవరి 21వ తేదీ ప్రపంచ మాతృభాష దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. భాష జాతికి చిరునామా అని, భాష నశిస్తే జాతి నశిస్తుందన్న వివేకానందుని బోధన ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ, ప్రతిభావంతులను ప్రోత్సహిస్తూ సేవాభావంతో విద్యాసంస్థ నిర్వహిస్తూ వేలాదిమంది విద్యార్థులకు అండగా నిలుస్తున్న యార్లగడ్డ శివప్రసాద్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను సత్కరించి నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, కళాశాల ప్రిన్సిపాల్స్ పెమ్మసాని రమేష్ బాబు, షేక్ అబ్దుల్ రహీం, బోధన , బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఘనముగా ఉత్సవ్ 2కె25






**కాకినాడ ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆదిత్య పాఠశాలలో ఆదిత్య ఉత్సవ్ 2కె 25 41వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .జిల్లా ఫారెస్టు ఆఫీసర్ డి రవీంద్రనాథ్ రెడ్డి,సినీ రచయిత శ్రీకాంత్ నాయుడు విస్సా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ శృతి రెడ్డి అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ ఎన్ శేషారెడ్డి మాట్లాడుతూ గత 41 సంవత్సరాలుగా ఆదిత్య విద్యాసంస్థలు ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు అలాగే ఈ విద్యా సంవత్సరములో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ మారథాన్ ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఆదిత్య స్థానం సంపాదించడం ఆనంద దాయకమని తెలిపారు.ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఎన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యా సంస్థలు ఇంత ఉన్నతికి తీసుకుని వెళ్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సేవలో పులి ఆడారు అలాగే వివిధ కాంపిటేటివ్ పరీక్షలు, అబాకసు, హ్యాండ్ రైటింగ్, ఒలింపియార్డు నందు సాధించిన విజయాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశ ప్రగతికి సోపానాలని ఆదిత్య ఉన్నతమైన విద్యా సంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు అంకుటిత దీక్షతో విద్య అభ్యసించి ఈ దేశ అభివృద్ధికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మరొక అతిథి విస్సా శ్రీకాంత్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటుగా తమ కలలను సాకారం చేసుకోవాలంటే ఆటపాటలతో పాటు కలల పట్ల ఆసక్తి చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ఈ కార్యక్రమం అనంతరం అతిధుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్ దీపక్ రెడ్డి ,డైరెక్టర్ సుగుణ రెడ్డి పాఠశాలల హెచ్ఎం రమణి, వైస్ ప్రిన్సిపాల్ వైద్య ఉమాపతి, పెద్ద ఎత్తున విద్యార్థులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**– రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**పెద్దపల్లి , ఫిబ్రవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు కరీంనగర్ తో సమన్వయం చేసుకుంటూ అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు . పోలింగ్ ముగిసిన తర్వాత కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య పోలింగ్ సామాగ్రి కరీంనగర్ కు తరలించేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వెబ్ టెస్టింగ్ ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

# ఈ ఒక్క పండు తింటే చాలు.. ఎన్నో రోగాలకు చెక్ పెట్టొచ్చు.. డాక్టర్‌తో పని లేకుండానే..



మనం తినే ఆహారాలు నేరుగా మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. మన ఆహారంలో సీజనల్ పండ్లు, కూరగాయలను క్రమం తప్పకుండా తీసుకోవడం ఎంతో అవసరం.. ఇది మన శరీరానికి అవసరమైన చాలా పోషకాలను అందిస్తుంది. సీజనల్‌గా లభించే అన్ని రకాల పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందులో ఆపిల్ అతి ముఖ్యమైనది. అంతేకాదు.. రోజుకో ఆపిల్ తింటే.. డాక్టర్‌తో పనిలేదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆపిల్ తక్కువ కేలరీలు కలిగి ఉంటుంది. దీన్నితీసుకోవడం వల్ల బరువు పెరగకుండా ఉంటారు. షుగర్ లెవల్స్ కూడా పెరగవు. ఆపిల్ పండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్ ఫుడ్స్ శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తాయి. ఇది అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి సహాయపడుతుంది. అంతేకాదు.., ఆపిల్స్ ఫైబర్‌కు మంచి మూలం, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఆపిల్స్ తినడం వల్ల అందులోని కాల్షియం మీ ఎముకలు, దంతాలు బలంగా ఉండేలా సహాయపడుతుంది. అలాగే మన ఊపిరితిత్తుల ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాదు.. ఆపిల్స్ తినటం వల్ల వృద్ధాప్య లక్షణాలను దూరం చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు కొన్ని రకాల పండ్లను మాత్రమే తినాల్సి ఉంటుంది. అలాటి సమయంలో యాపిల్ తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు తరచూగా చెబుతుంటారు. పీచుపదార్థాలు ఎక్కువగా ఉండి, చక్కెర తక్కువగా ఉండే ఆపిల్ గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. ఆపిల్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా నియంత్రణలో ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకలకు ఆరోగ్యం. వేసవిలో ఆపిల్స్ తినడం వల్ల డీహైడ్రేషన్ వచ్చే సమస్య కూడా తగ్గిపోతుంది. చాలా మందిలో మధుమేహంతో పాటు అధిక రక్తపోటు కూడా ముప్పుగా మారుతోంది. ఈ సమస్యకు ఆపిల్స్ తినడం కూడా మేలు చేస్తుంది. ఆపిల్స్ తినడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుకోవడం వల్ల స్ట్రోక్, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. అంటే ఆపిల్ తీసుకోవడం ద్వారా మధుమేహం, రక్తపోటు రెండూ అదుపులో ఉంటాయి.

# ఒక్కో డ్రింక్ బ్రహ్మాస్త్రమే.. ఈ 4 పానీయాలు తాగితే..

## శరీరంలోని వ్యర్థాలన్నీ బయటకు రావాల్సిందే..



మానవ శరీరం ఒక యంత్రం లాంటిది. అటువంటి పరిస్థితిలో, కాలానుగుణంగా శుభ్రం చేయడం చాలా ముఖ్యం.. తద్వారా ఇది ఎటువంటి సమస్య లేకుండా చాలా కాలం పాటు బాగా పని చేస్తుంది. వాస్తవానికి, కలుషితమైన వాతావరణంలో జీవించడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కారణంగా శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా దాని రోగనిరోధక శక్తి తగ్గడం ప్రారంభమవుతుంది. దీంతో ఒక వ్యక్తి అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు చాలా రెట్లు పెరుగుతాయి. అటువంటి పరిస్థితిలో శరీరం సరిగ్గా పనిచేయడానికి నిర్విషీకరణ అవసరం. దీని కోసం మందుల ఎంపిక కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, ఇది సహజ పద్ధతిలో కూడా చేయవచ్చు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో, డిటాక్సిఫికేషన్‌లో కూడా సహాయపడే వేసవి పానీయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకోండి.. శరీరాన్ని డిటాక్స్ చేసే డ్రింక్స్ ఇవే..కొత్తిమీర నీరు.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో త్రాగడానికి ఇది మంచి పానీయం. శరీరంలో పేరుకుపోయిన అదనపు నీటిని తొలగించడానికి ఇది సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. శరీరంలో జీవక్రియను నియంత్రించడంలో సహాయపడే కాలేయ ఆరోగ్యాన్ని పెంచుతుంది. చీజదీ×లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో, క్యాన్సర్‌ను నివారించడంలో.. దాని పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడతాయి.. దోసకాయ – పుదీనా – అల్లం – నిమ్మకాయ.. ఇది ఒక శక్తివంతమైన డిటాక్స్ డ్రింక్.. ఎందుకంటే ఇందులో కలిసి పనిచేసే పదార్థాలు ఉంటాయి. అల్లం జీర్ణక్రియకు సహాయపడే ఒక మూలం.. ఇది మీ కడుపుని శుభ్రపరుస్తుంది. నిమ్మకాయ మీ శరీరాన్ని ఆల్కలైజ్ చేయడంలో సహాయపడుతుంది. పుదీనా మీ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. స్ట్రాబెర్రీ – నిమ్మకాయ..స్ట్రాబెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి.. ఇన్సులిన్ స్థాయిలకు సహాయపడతాయి. ఈ నీరు, నిమ్మరసంతో కలపడం వల్ల జీర్ణక్రియకు, జూం స్థాయిలను సమతుల్యం చేస్తూ శరీరాన్ని నిర్విషీకరణ, శుభ్రపరచడంలో సహాయపడుతుంది. జీలకర్ర నీరు.. జీలకర్ర నీటి మిశ్రమాన్ని తాగడం వల్ల మీ శరీరాన్ని నిర్విషీకరణ అవుతుంది. దాని నుంచి తయారైన నీరు శరీరంలోని అన్ని విషాలను తొలగించడం, ఆకలి హార్మోన్లను అణచివేయడం, జీవక్రియను వేగవంతం చేయడం ఇలా ఎన్నో రకాలుగా సహాయపడుతుంది.

